
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 33, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 04 - మే - 2026 , వెల రూ.5/-








## సబ్‌స్టేషన్ల పక్కనే సౌర విద్యుత్ ప్లాంట్లు

**విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

**పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై త్వరలోనే నిర్ణయం**

**భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు**

- ★సోలార్ స్టవ్‌ల వినియోగంపై కూడా అవగాహన కల్పించాలి
- ★డేటా సెంటర్లు, హైస్పీడ్ కారిడార్ల నేపథ్యంలో సబ్‌స్టేషన్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ★సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు.
- ★పైలెట్ ప్రాజెక్టు కింద భూమి అందుబా టులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్‌స్టేషన్ల పక్కన సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాలని స్పష్టం చేశారు.
- ★విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అధికారులతో రాత్రి పొద్దుపోయే వరకు ఎంసీహెచ్ఆర్డీలో సమీక్షించారు.
- ★విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.
- ★ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడకుండా చూడాలని ఆదే శించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడ లు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.



సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద భూమి అందుబా టులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్‌స్టేషన్ల పక్కన సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాలని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి

---

## 'ఇది అనివార్యంగా సాధారణ ప్రజలపై ప్రభావం చూపుతుంది'

**జనంపై 'ఎన్నికల బిల్లు'**

- ●వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ల ధర పెంపుపట్ల కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది.
- ●అధికార పార్టీకి ఎన్నికల సమయంలో మాత్రమే సామాన్య ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ తర్వాత వారి మానాన వారిని వదిలేస్తారని మండిపడింది.



న్యూఢిల్లీ: వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ల ధర పెంపుపట్ల కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అధికార పార్టీకి మిగతా 2లో

---

## మా నౌకా దళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయ్...

- ●హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవుల పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది.
- ●ఇటీవల ఆ దేశానికి చెందిన నౌకల ను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి.దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.




హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవుల పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. ఇటీవల ఆ దేశానికి చెందిన నౌకల ను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మిగతా 2లో

---

## జ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని, దానిని అంతర్భాగం చేసుకోనంత వరకు మోక్షం సాధ్యం కాదు

**లద్దాఖ్ ధర్మభూమి: అమిత్ షా**

- ●శతాబ్దాలుగా బౌద్ధ జ్ఞానాన్ని పరిరక్షించి, పోషించి లద్దాక్ 'సజీవ ధర్మభూమి'గా నిలిచిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
- ●బౌద్ధమతం సంక్షోభాలను ఎదుర్కొన్నప్పుడల్లా బుద్ధుని బోధనలను పరిరక్షించడానికి ఈ నేల కృషి చేసిందని, పరిరక్షించిన ఆ జ్ఞానాన్ని విస్తరించడానికి సహాయపడిందని కొనియాడారు.



శతాబ్దాలుగా బౌద్ధ జ్ఞానాన్ని పరిరక్షించి, పోషించి లద్దాక్ 'సజీవ ధర్మభూమి'గా నిలిచిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. బౌద్ధమతం సంక్షోభాలను ఎదుర్కొన్నప్పుడల్లా బుద్ధుని బోధనలను పరిరక్షించడానికి ఈ నేల కృషి చేసిందని, పరిరక్షించిన ఆ జ్ఞానాన్ని విస్తరించడానికి మిగతా 2లో

---

## ఆధారాలతో సహా అన్నీ బయటపెడుతాం



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆధారాలతో సహా తాము బయట పెట్టామని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు.

ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ లో 25 టెండర్ లను ఎక్సెస్ టెండర్లతో కొందరికి మాత్రమే కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని ఆనాడే చెప్పినట్లు తెలిపారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా హ్యామ్ మోడల్ రోడ్లలో మిగతా 2లో

---

## హామీలు అమలు చేయకుంటే ఆందోళన చేస్తాం



- ❄కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందడంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.
- ❄ధాన్యం, మొక్కజోన్న శనగ కొనుగోలులో ప్రభుత్వంద నిర్లక్ష్యం చేస్తుందన్నారు.
- ❄సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందడంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మిగతా 2లో

---

## చెరువుల పునరుద్ధరణ బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. హైడ్రా కమిషనర్ హామీ



- ⌘సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ
- ⌘గూగుల్ మ్యాప్స్ ఆధారంగా 2024 జులై 19కి ముందున్న వారి గుర్తింపు
- ⌘బడా కబ్జాదారులపై కఠినంగా, నిరుపేదలకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులను పునరుద్ధరించి, కబ్జాల నుంచి విముక్తి చేసే బృహత్తర కార్యక్రమంలో భాగంగా నివాసాలు కోల్పోతున్న నిరుపేదల పట్ల తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో కీలక నిర్ణయం తీసుకుంది. చెరువులను మిగతా 2లో

---

## మళ్లీ అదే జరగొచ్చు.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు


- ●అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చంటూ ఇరాన్ సీనియర్ సైనిక అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ●శాంతి చర్చలు నిలిచిపోవడంతో అమెరికాతో తిరిగి ఘర్షణ తలెత్తే అవకాశం ఉందన్నారు



టెహ్రాన్: అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చంటూ ఇరాన్ సీనియర్ సైనిక అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలు నిలిచిపోవడంతో అమెరికాతో తిరిగి ఘర్షణ తలెత్తే మిగతా 2లో

---

## ఇరాన్‌పై భూతల దాడి చేయొద్దని ట్రంప్‌నకు పుతిన్ వార్నింగ్




- ●ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు.

ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

---

## ఎవరెన్ని అన్నా.. 'రాష్ట్రాన్ని అమ్మలా లాలించి పాలన అందిస్తా'...

**మా నాన్న కేసీఆర్‌ను నేను తిట్టలేదు**

**కేసీఆర్ తో సిద్ధాంతపరమైన విభేదాలు**

**ఎంత ఖర్చైనా వెనకాడబోం..**

- ➢తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తిగా 'తెలంగాణ రక్షణ సేన' ఆవిర్భవించిందని, అన్ని వర్గాల రక్షణే ధ్యేయంగా ఈ వేదిక పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.
- ➢రాబోయే రోజుల్లో 'సర్వోదయ తెలంగాణ' లక్ష్యంగా తమ పార్టీ ప్రయాణం సాగుతుందని స్పష్టం చేశారు.
- ➢శ్రీకృష్ణుడు అధర్మంపై యుద్ధం చేసేందుకు మోగించిన యుద్ధభేరి 'పాంచజన్యం' స్ఫూర్తితో.. ఐదు ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపొందించినట్లు కవిత వెల్లడించారు.
- ➢ఈ ఐదు అంశాలే తమ పార్టీకి ప్రాణవాయువు అని పేర్కొన్నారు.
- ➢రాష్ట్రంలో 75 శాతం మంది ప్రైవేట్ విద్యపైనే ఆధారపడుతున్నారని, సామాన్యుడి ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తిగా 'తెలంగాణ రక్షణ సేన' ఆవిర్భవించిందని, అన్ని వర్గాల రక్షణే ధ్యేయంగా ఈ వేదిక పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. రాబోయే రోజుల్లో 'సర్వోదయ తెలంగాణ' లక్ష్యంగా తమ పార్టీ మిగతా 2లో

---

## రోడ్డు పక్కన వాహనాలను నిలపకండి, ప్రాణాలు తీయకండి



- ❖శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం.. ఎక్స్ వేదికగా ఎంపీ ఈటల స్పందన
- ❖రోడ్డు పక్కన వాహనాలను నిలపకండి, ప్రాణాలు తీయకండి.. ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు పక్కన వాహనాలను నిలపకండి, ప్రాణాలు తీయకండి.. ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో

---

## తండ్రిని గౌరవించలేని వారు రాజకీయాలు చేస్తారా?



- ▶▶పెద్దాయనను కవిత ఇబ్బంది పెట్టడం తగదన్న దానం
- ▶▶కవిత కబుర్లు చెప్పడం మానుకోవాలని హితవు
- ▶▶రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోందని వెల్లడి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితపై ధ్వజమెత్తారు. ఈరోజు మీడియా మిగతా 2లో

## మా నౌకా దళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయ్...

దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దిగ్బంధనాన్ని అమలు చేయడంలో యూఎస్ నౌకాదళాలు సముద్రపు దొంగల్ లా పనిచేస్తాయని అన్నారు. ఇరాన్ పై కొనసాగుతున్న దిగ్బంధనం అమెరికాకు మంచి వ్యాపారమని ట్రంప్ అన్నారు. తాము నౌకలను సీజ్ చేశామని, సరకు, చమురును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇది అత్యంత లాభదాయకమైన వ్యాపారమని, తాము పైరేట్స్ లాంటి వాళ్లమని వ్యాఖ్యానించారు. తాము ఇరాన్‌తో ఆటలు ఆడటం లేదని, ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నామని అన్నారు. కాగా, అమెరికా దిగ్బంధనంవల్ల ఇరాన్‌కు దాదాపు 4.8 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ.45 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు పెంటగాన్ అంచనా వేసింది. దిగ్బంధనం అమల్లోకి వచ్చినప్పటి నుంచి చమురుతో సహా ఇతర నిషేధిత సరకులను రవాణా చేసేందుకు ప్రయత్నించిన 40 కిపైగా నౌకలను యూఎస్ దళాలు దారి మళ్లించాయని పెంటగాన్ తెలిపింది. దాంతో సుమారు 53 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురు తీసుకెళ్తున్న 31 ట్యాంకర్లు గల్ఫ్‌లోనే నిలిచిపోయాయని పేర్కొన్నది.

## మళ్లీ అదే జరగొచ్చు.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు

అవకాశం ఉందన్నారు. అమెరికా హామీలకు, ఒప్పందాలకు కట్టుబడి ఉండదని ఆధారాలు చూపిస్తున్నాయంటూ ఇరాన్ సైనిక కేంద్ర కమాండ్ సెంటర్ 'ఖతమ్ అల్-అంబియా'కు చెందిన మొహమ్మద్ జాఫర్ అసాదీ అన్నట్లు ఇరాన్ ఫార్స్ వార్తా సంస్థ పేర్కొంది. మరో వైపు, యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి ఇరాన్ తమతో కొత్త ప్రతిపాదన చేసిందని.. అయితే, అందులోని అంశాలపై తాను సంతృప్తి చెందడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇరాన్ ప్రపోజల్ నచ్చలేదన్న ట్రంప్... అసలు ఈ ప్రపోజల్ ఏమిటి? అందులో పేర్కొన్న అంశాలేమిటి? అనేది ఆయన స్పష్టంగా చెప్పలేదు. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో ఇరాన్‌పై యుద్ధం ముగిసిపోయిందంటూ అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ చెప్పారు. 1973 నాటి చట్టం ప్రకారం.. ఇతర దేశాలపై 60 రోజులకు పైగా యుద్ధం చేస్తే అమెరికా కాంగ్రెస్(చట్టసభ) నుంచి ప్రభుత్వం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధన నుంచి తప్పించుకోవడానికే ఇరాన్‌పై యుద్ధం ముగిసిందని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం విషయంలో ట్రంప్ ప్రభుత్వం కాంగ్రెస్ నుంచి ఇప్పటిదాకా ఎలాంటి అనుమతి పొందలేదు. పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణలు ముగిశాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు ఏప్రిల్ 7న అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ తర్వాత అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు జరగలేదని గుర్తుచేశారు.

### ఇరాన్‌పై భూతల దాడి చేయొద్దని ట్రంప్‌నకు పుతిన్ వార్నింగ్

ఇరువురి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా పుతిన్ ఈ హెచ్చరిక చేసినట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 90 నిమిషాలపాటు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన విషయాల్ని రష్యాకు చెందిన విదేశీ సలహాదారు యురి ఉషకోవ్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ట్రంప్, పుతిన్.. ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలపై చర్చించారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయడం ప్రమాదకరమని, అలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్‌ను హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ అంశంలో ట్రంప్ సూచనను పుతిన్ స్వాగతించారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ట్రంప్‌తో చెప్పారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా ట్రంప్‌తో పుతిన్ తెలిపారు. ఈ అంశంపై ట్రంప్ కూడా స్పందించారు. పుతిన్‌తో చర్చలు బాగా సాగాయని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడంలో సాయం అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. త్వరలోనే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని ట్రంప్ అన్నారు. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## హామీలు అమలు చేయకుంటే ఆందోళన చేస్తాం

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న శనగ కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఈసందర్భంగా వివరిస్తూ రబీ సీజన్‌లో క్వింటాల్‌కు రూ. 500 బోనస్?చెల్లించాలని తాలు, తరుగు, తేమ పేరు చెప్పి దోచుకుంటున్న దళారుల నుంచి రైతు ఆదుకుని ప్రతి గింజను మద్దతు దరకే కొనుగోలు చేయాలని డిమాండ్?చేశారు. తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటానన్న హామీని సమాధి చేశారని, కళ్లముందే తేమ పేరుతో రైతులను నిలువునా ముంచుతున్నా ఎందుకు పట్టించుకోరని నిలదీశారు. మండుటెండల్లో కొనుగోలు కేంద్రాలవద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు మీకు పట్టవా, వడ్లకు బోనస్ హామీ అంతా ఉత్తిదే అంటూ ఎద్దేవా చేశారు. గత రబీ సీజన్ కూ బోనస్ ఎగ్గొట్టి ఈ సీజన్ లోనూ బోనస్ కు పాతరేసినట్లేనా అంటూ ప్రశ్నించారు. పత్తి పంటకు మద్దతు ధర ఎగానామం పెట్టి రైతులను ముంచారని, మొక్కజొన్నకు కేంద్రం ఎమ్మెస్పీ ఇస్తున్నా కొనుగోలు బాధ్యతను విస్మరించి దళారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అకాల వర్షాలతో రెండున్నరేళ్లలో 5 లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టపోతే జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని చెప్పాలని, ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ.5 వేల కోట్లు చెల్లించాలని కానీ రూ.260 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. దళారులకు దోచిపెట్టి రైతులను రోడ్డున పడేయడమే కాంగ్రెస్?విధానామా, పౌరసరఫరాల సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టారని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ రూ.56 వేల కోట్ల అప్పులతో దివాళా తీయించిందన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సంస్థను రూ.లక్ష కోట్ల అప్పుల పాలు చేశారని, వరంగల్ డిక్లరేషన్ ను పాతిపెట్టి రాయపూర్ ఏఐసీసీ రైతు తీర్మానాలకు తిలోదకాలిచ్చారా అని పేర్కొన్నారు. రబీ సీజన్ లో రైతుల బాధలపై ఏనాడైనా సమీక్షించారా, వడగాల్పులతో జనం అల్లాడుతుంటే డిజాస్టర్ మంత్రి నిద్రపోతున్నారని నిలదీశారు. ఎన్నడూ లేనంతగా ఎండలు మండిపోతుంటే సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఎందుకు చేయలేదన్నారు.

## చెరువుల పునరుద్ధరణ బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. హైడ్రా కమిషనర్ హామీ

ఆక్రమించిన బడా కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే, జీవనోపాధి కోసం వచ్చి గుడిసెలు వేసుకున్న పేదలకు అన్యాయం జరగకూడదన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి అండగా నిలవనుంది. చెరువుల పునరుద్ధరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం మాదాపూర్‌లోని సున్నం చెరువు, రామంతాపూర్ చెరువు ప్రాంతాల బాధితులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై ఈ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బాధితుల గుర్తింపు ప్రక్రియను హైడ్రా వేగవంతం చేసింది. ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కేవలం అర్హులైన వారికే ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం సాంకేతికతను వినియోగిస్తోంది. 2024 జులై 19వ తేదీని కటాఫ్‌గా నిర్ణయించి, ఆ తేదీకి ముందు నుంచే అక్కడ నివాసం ఉంటున్న వారిని గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ చిత్రాల ఆధారంగా గుర్తించి జాబితాలు సిద్ధం చేస్తున్నారు. ఈ విధానం వల్ల పేదల ముసుగులో లబ్ధి పొందాలనుకునే కబ్జాదారుల ప్రయత్నాలకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు భావిస్తున్నారు. నగరవ్యాప్తంగా చెరువుల వద్ద ఇళ్లు కోల్పోయిన వారందరికీ ఇదే నిబంధన వర్తిస్తుందని కమిషనర్ రంగనాథ్ తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ బాధితుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కోసం నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు పొరుగున ఉన్న ఏపీ నుంచి వలస వచ్చి, చెత్త ఏరుకుంటూ జీవిస్తున్న వారే అధికంగా ఉన్నట్లు గుర్తించారు. బయట అద్దె ఇళ్లు దొరకని పరిస్థితుల్లోనే చెరువుల దగ్గర తలదాచుకోవాల్సి వచ్చిందని బాధితులు తమ ఆవేదనను వెళ్లగక్కారు.

## రోడ్డు పక్కన వాహనాలను నిలపకండి, ప్రాణాలు తీయకండి

ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మరణించిన ఘటనపై ఆయన స్పందించారు. అతివేగం, నిర్లక్ష్యం, నిద్రమత్తు కారణం ఏదైనా రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి, రోడ్డున పడేస్తున్నాయని తెలిపారు. వేగం కన్నా ప్రాణం మిన్న లాంటి ఎన్ని నినాదాలు రాసినా అవి నినాదాలకే పరిమితం అవుతున్నాయని పేర్కొన్నారు. 'డ్రైవింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుందని గుర్తుపెట్టుకోండి.. ముఖ్యంగా రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతున్నారు.. మీ నిర్లక్ష్యం వల్ల ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని మర్చిపోకండి.. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన వాహనాలు నిలపకండి.. అలా నిలిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని కోరుతున్నాను' అని వెల్లడించారు. శంషాబాద్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మరణం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

## తండ్రిని గౌరవించలేని వారు రాజకీయాలు చేస్తారా?

ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, కవిత తన తండ్రి కేసీఆర్‌ను ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కవిత తన ఇంటి సమస్యలను రోడ్డు మీదకు తీసుకువస్తూ, తండ్రిని చులకన చేయడం సరికాదని హితవు పలికారు. "సొంత తల్లిదండ్రులను గౌరవించలేని వారు అసలు మనుషులేనా?" అని ప్రశ్నిస్తూ, కవిత కబుర్లు చెప్పడం మానుకొని రాజకీయంగా మాట్లాడాలని సూచించారు. పెద్దాయన కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడం కవితకు తగదని అన్నారు. అనవసరమైన విషయాలతో ఆయనను ఇబ్బంది పెడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇక ప్రభుత్వ పాలన గురించి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని దానం నాగేందర్ స్పష్టం చేశారు. రైతు భరోసా పంపిణీలో కొంత ఆలస్యం జరిగి ఉండవచ్చు కానీ, గతంలో అస్సలు ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా రైతులకు మేలు జరగడం మంచిదే కదా అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం ఎవరినీ వ్యక్తిగతంగా వేధించాలనే ఉద్దేశంతో లేదని, కేవలం ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు.

# సబ్‌స్టేషన్ల పక్కనే సౌర విద్యుత్ ప్లాంట్లు

విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడ లు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (రైతు డిస్కం)లో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహలు తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రీన్‌ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్య క్రమంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనుమతులు వెంటనే ఇవ్వాలని చెప్పారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని, సోలార్ పవర్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్ల (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో.. జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని సీఎం ఆదేశించారు. సోలార్ స్టవ్‌ల వినియోగంపై కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. సమీక్షలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్.వి.పాటిల్, మూడో డిస్కం సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ పాల్గొన్నారు రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఫిట్‌మెంట్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న ఐదు కరువు భత్యాల(డీఏ)ను ఫిట్‌మెంట్‌లో విలీనం చేసి చెల్లిస్తామని తెలిపింది. శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఉద్యోగ సంఘాల సమావేశం జరిగింది. మారం జగదీశ్వర్ చైర్మన్‌గా ఉన్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, లచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని జేఏసీ, ట్రెసాలతోపాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో గుర్తింపు ఉన్న సంఘాలు, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు, ఆహ్వానిత సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు పీఆర్సీ ఫిట్‌మెంట్, డీఏల విడుదల సహా తమ డిమాండ్లను భట్టి విక్రమార్కకు వివరించారు. 63 అంశాలను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన భట్టి.. రెండో పీఆర్సీ చైర్మన్ శివశంకర్ నుంచి నివేదిక తెప్పించుకుని, పరిశీలిస్తామని.. తర్వాత మరోసారి ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి మాట్లాడుతామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను పీఆర్సీ ఫిట్‌మెంట్‌తో విలీనం చేసి చెల్లిస్తామన్నారు. పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.6,000 కోట్ల బిల్లులను ఏకమొత్తంలో 100 రోజుల్లో చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు ప్రతి నెలా రూ.1,000 కోట్ల చొప్పున విడుదల చేస్తామన్నారు. జూన్ 2 నుంచి ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డులు జారీ చేస్తామని.. పథకం మార్గదర్శకాలను రూపొందించాల్సిందిగా వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఇక సీపీఎ?సను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తేవాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరగా.. దీనిపై మరోసారి సంఘాల నేతలతో చర్చిస్తామని భట్టి తెలిపారు. ఉద్యోగుల 63 డిమాండ్లలో పాక్షికంగా పరిష్కరించిన 26 డిమాండ్లు, పెండింగ్‌లో ఉన్న 37 డిమాండ్లను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో చర్చకు పెట్టి.. 30 రోజుల్లోగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఈ సమస్యలన్నింటినీ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని, తర్వాత ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతానని వివరించారు. 5న తలపెట్టిన నిరాహార దీక్షల నిర్ణయాన్ని విరమించుకోవాలని భట్టి కోరారు. తమపై ఉద్యోగుల నుంచి ఒత్తిడి ఉందని, సీఎంతో మాట్లాడి భేటీ ఏర్పాటు చేయించాలని ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత నిరాహార దీక్షలపై నిర్ణయించుకుంటామన్నారు. భేటీలో సంఘాల నేతలు ఏలూరి శ్రీనివాసరావు, దామోదర్‌రెడ్డి, చావ రవి, సదానంద్‌గౌడ్, వంగ రవీందర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేన్, పొన్నాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధి అని అభివర్ణించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సామాన్య ప్రజలకు చేరడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగ్‌లు, ఐడీ కార్డులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి అంతా నాణ్యమైనవే అయ్యుండాలని.. అవన్నీ జూన్ 15లోగా స్కూళ్లకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సామగ్రి అందాక వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. విద్యాశాఖతోపాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ అభివృద్ధి శాఖ పరిధిలోని విద్యాసంస్థల్లోని విద్యార్థులకు అందించే సామగ్రి కేంద్రీకృత సేకరణ విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సమీక్షించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ సేకరణ, సరఫరా చేపట్టడంతో నాణ్యత లోపంతోపాటు అక్రమాలు జరిగేవని.. వాటిని అరికట్టేందుకే కేంద్రీకృత సేకరణ విధానాన్ని తెచ్చినట్లు తెలిపారు. ఈ విధానం వల్ల అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని చెప్పా రు. విద్యార్థులకు అవసరమైన సామగ్రి గడువులోగా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అక్కడి నుంచి క్షేత్రస్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని.. సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలని అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, గురుకులాల కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని అన్నా.. 'రాష్ట్రాన్ని అమ్మలా లాలించి పాలన అందిస్తా'...

ప్రయాణం సాగుతుందని స్పష్టం చేశారు. శ్రీకృష్ణుడు అధర్మంపై యుద్ధం చేసేందుకు మోగించిన యుద్ధభేరి 'పాంచజన్యం' స్ఫూర్తితో.. ఐదు ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపొందించినట్లు కవిత వెల్లడించారు. ఈ ఐదు అంశాలే తమ పార్టీకి ప్రాణవాయువు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 75 శాతం మంది ప్రైవేట్ విద్యపైనే ఆధారపడుతున్నారని, సామాన్యుడి ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు పూర్తి ఉచిత విద్యను అందిస్తామని, దీనికి సంబంధించిన అన్ని ఆర్థిక లెక్కలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ వంటి మహమ్మారి సోకితే రూ. 3 లక్షలు లేక ప్రాణాలు వదులుకుంటున్న కుటుంబాలు తెలంగాణలో ఉన్నాయని కవిత అన్నారు. లైఫ్ స్పాన్ పెరగాల్సిన సమయంలో సరైన వైద్యం అందకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎంత ఖర్చైనా సరే, ప్రభుత్వమే భరించి ప్రతి బిడ్డకు నాణ్యమైన వైద్యం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు వదులుతున్నారని, మక్కా కుప్పపైనే రైతు చనిపోయిన ఘటన తనను కలచివేసిందని కవిత అన్నారు. ధాన్యం ఎగుమతి చేసేందుకు ప్రత్యేక కమిటీ వేసి రైతులకు మద్దతు ధరతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పిస్తామన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడటం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. 18-45 ఏళ్ల లోపు యువతకు వారి ఐడియాలజీ ఆధారంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. మన రాష్ట్రం నుంచి గూగుల్, వాట్సాప్ వంటి సంస్థలు రావాలన్నదే తమ ఆశయమని చెప్పారు. అలాగే, 4 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలకు అమ్మలా ఆలోచించే విధానం లేదని కవిత విమర్శించారు. సచివాలయంలో వికలాంగులకు ర్యాంప్ లేకపోవడం, బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇవ్వకపోవడం వంటివి ప్రభుత్వ వైఫల్యాలన్నారు. పేదలు, వికలాంగులు, మాజీ మావోయిస్టులు, ఆర్మీ జవాన్లు.. ఇలా అన్ని వర్గాలకు మేలు చేయడమే సామాజిక న్యాయమని, తెలంగాణ రక్షణ సేన అమ్మలా లాలించి పాలన అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత 20 ఏళు ్లగా తెలంగాణ సంస్కృతి కోసం పనిచేసిన 'తెలంగాణ జాగృతి' ఒక స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందని, రాజకీయాలకు 'తెలంగాణ రక్షణ సేన' వేదికగా ఉంటుందని ఆమె క్లారిటీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పని వ్యక్తిగా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిద్ధమని కవిత తన ప్రసంగాన్ని ముగించారు. 'నేను అమ్మలా పరిణితి చెందుతానని అంటే చాలా మంది ఎలా అవుతారని ప్రశ్నించారు. కానీ అమ్మలాంటి పాలన చేసినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం చేయగలుగుతాం. కచ్చితంగా ఇప్పుడున్న ప్రభుత్వాలకు అమ్మలా ఆలోచన చేసే విధానం లేదు. నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు అక్కడకు ఓ వికలాంగుడు వస్తే ఆయనను సర్టిఫికెట్ తేవాలని కలెక్టర్ అడిగిండు. కళ్లముందు వికలాంగుడిగా కనిపిస్తున్న వ్యక్తికి సర్టిఫికెట్ ఎందుకు?. మనం అంత పెద్ద సచివాలయం కడితే ర్యాంప్ లేదు, బాత్ రూమ్ లేదు. ఈ ప్రభుత్వం కనీసం వికలాంగులకు ఫ్రీ బస్ ఎందుకు ఇవ్వటం లేదు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వికలాంగులకు కో-ఆప్షన్ మెంబర్ ఇస్తామని ప్రకటించింది. మరి ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కనీసం ఆర్టీసీ బస్సుల్లో కూడా వికలాంగులకు ఉచిత ప్రయాణం ఇవ్వటం లేదు. కచ్చితంగా ఈ ప్రభుత్వంలో అమ్మ లాలనతో పాలన జరగటం లేదు. మేము ఆ దిశగా ప్రయాణం చేస్తాం' అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?పై తాను చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు దారి తీసిన నేపథ్యంలో తన వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత స్పందించారు. నేను మా నాన్నను విమర్శించలేదని రాజకీయ నాయకుడిగా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా మాత్రమే కేసీఆర్?ను విమర్శించాను తప్పితే మా నాన్న కేసీఆర్ ను నేను విమర్శించ లేదన్నారు. ఇవా బషీర్?బాగ్ ప్రెస్ క్లబ్?లో మీట్ ది మీడియా కార్యక్రమంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన కవిత.. మా నాన్న కేసీఆర్ తో నాకు ఎలాంటి ప్రాబ్లెమ్ లేదని, నాన్నగా ఆయన లేకపోతే నాకు జన్మనే లేదన్నారు. నా తల్లిదండ్రులతో నాకు ఎలాంటి సమస్య లేదని, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తో తనకు కచ్చితంగా ఐడియాలాజికల్ డిఫరెన్సెస్ ఉన్నాయని ఈ విషయంలో మొన్న విమర్శించానని ఆయన తప్పు చేస్తే భవిష్యత్?లోనూ విమర్శిస్తానని స్పష్టం చేశారు.

## ఇది అనివార్యంగా సాధారణ ప్రజలపై ప్రభావం చూపుతుంది'

ఎన్నికల సమయంలో మాత్రమే సామాన్య ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ తర్వాత వారి మానాన వారిని వదిలేస్తారని మండిపడింది. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధర పెంపు ఒక 'ఎన్నికల బిల్లు'అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. తరువాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పై ఉంటుందన్నారు. ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణం వేడి తగులుతుందని తాను ముందే హెచ్చరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 'ఈ రోజు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధర రూ.993 పెరిగింది. అతిపెద్ద పెంపు ఇదే. ఇది ఒక ఎన్నికల బిల్లు. కేవలం మూడు నెలల్లో రూ.1,380 పెరిగింది, ఇది 81% పెరుగుదల. టీ స్టాళ్లు, ధాబాలు, హోటళ్లు, బేకరీలు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లు ప్రతి వంటగదిపై భారం పెరిగింది. ఇది అనివార్యంగా సాధారణ ప్రజలపై ప్రభావం చూపుతుంది'అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ధరలు పెంచబోమని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తామని ప్రకటించిన ప్రధాని మోదీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోయారని ఎద్దేవా చేశారు. వాణిజ్య సిలిండర్లపై దాదాపు రూ.1000 భారీ పెంపు, జీవనాధారం కోసం చిన్న భోజనశాలలపై ఆధారపడే కోట్లాది మంది భారతీయులను ప్రభావితం చేస్తుందని, కోట్లాది మంది ఈ పెంపు భారాన్ని మోయవలసి వస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోందన్నారు. ఏప్రిల్ 29న అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ ముందే హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉండటాన్ని ప్రభుత్వం సొమ్ము చేసుకుందని, ధరలు పెరుగుతున్నందున ఇప్పుడు ఆ భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తోందని ఆయన విమర్శించారు. 'ఎన్నికల ఉపశమనం ముగిసింది. ద్రవ్యోల్బణం వేడి రాబోతోంది! ఏప్రిల్ 29 తర్వాత జాగ్రత్త -- పెట్రోల్, డీజిల్, ప్రతీదీ ఖరీదైపోతుంది. ముడిచమురు చౌకగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను జేబులో వేసుకుంది. ఇప్పుడు అది ఖరీదై, ఆ భారాన్ని మీపై మోపుతుంది'అని రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజా అవసరాల పై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల కోసం మాట్లాడటం, వారి ప్రయోజనాలే ముఖ్యంగా పని చేయడం, వారి కోసమే ప్రత్యేకంగా డీజిల్ సరఫరా కోరడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఇదేనా ఈ ప్రభుత్వ ధోరణి? అని షర్మిల నిలదీశారు. రైతు కన్నా కాంట్రాక్టర్ ముఖ్యమా? అని, ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులే ప్రాధాన్యమా? అని వ్యాఖ్యానించారు. ఇది పాలన కాదని, పూర్తిగా ప్రాధాన్యతల వైఫల్యమని మండిపడ్డారు. ముందుగా రైతులకు, సాధారణ ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా సాగేలా చూడాలన్నారు. ఆ తరువాతే కాంట్రాక్టర్లకు ప్రత్యేక సదుపాయాలపై మాట్లాడాలని సూచించారు.

## జ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని, దానిని అంతర్భాగం చేసుకోనంత వరకు మోక్షం సాధ్యం కాదు

సహాయపడిందని కొనియాడారు. 75 ఏళ్ల తర్వాత బుద్ధ భగవానుడి పవిత్ర అవశేషాలు లద్దాఖ్‌కు తిరిగి రావడాన్ని 'చారిత్రక పునఃకలయిక'గా ఆయన అభివర్ణించారు. ఈ అవశేషాల పునరాగమనం లద్దాఖ్ ప్రజలకు బుద్ధ పౌర్ణమి ప్రాముఖ్యతను మరింత పెంచిందన్నారు. 2569వ బుద్ధ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని లేహ్‌లోని జీవేత్సల్‌లో తథాగతుని పవిత్ర అవశేశాల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో బుద్ధుని బోధనల ప్రాముఖ్యతను షా నొక్కి చెప్పారు. జ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని, దానిని అంతర్భాగం చేసుకోనంత వరకు మోక్షం సాధ్యం కాదన్నారు. ఆధ్యాత్మిక సాధన లేకుండా జ్ఞానం అసంపూర్ణం. జ్ఞానం లేని ఆధ్యాత్?మిక సాధన అంధకారం. ఆధ్యాత్మిక సాధన, జ్ఞానం కలయికే సరైన మార్గం. ఇవన్నీ ఉన్నా నైతిక క్రమశిక్షణ లేకపోతే, జ్ఞానవంతమైన జీవితాన్ని గడపలేరు. నైతిక క్రమశిక్షణే జ్ఞానవంతమైన జీవితానికి ఆధారం'అని షా పేర్కొన్నారు. భారత్‌లో ఉద్భవించిన బుద్ధుని బోధనలు లద్దాఖ్ ద్వారా చైనా, అనేక ఇతర దేశాలకు వ్యాపించాయని, ఎంతో మంది జీవితాలకు మార్గదర్శకంగా మారాయని చెప్పారు. కశ్మీర్, లేహ్, యార్కండ్, ఖోటాన్, టిబెట్‌లను కలిపే సిల్క్ రూట్ వాణిజ్యానికి మాత్రమే కాకుండా, ఆలోచనలకు, గ్రంథాలకు, కళాత్మక సంప్రదాయాలకు వ్యాప్తికి ఒక మార్గంగా మారిందన్నారు. లేహ్‌లో పలు డైరీ ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సభలో షా మాట్లాడారు. దేశ సరిహద్దులను కాపాడటంలో లద్దాఖ్, కార్గిల్ ప్రజలు చూపిన దేశభక్తిని, త్యాగాలను ప్రశంసించారు. సరిహద్దు నుంచి ప్రమాదం పొంచి ఉన్నప్పుడల్లా సైన్యం రావడానికి ముందు స్థానిక ప్రజలే దేశ రక్షణకు నిలబడ్డారని కొనియాడారు. ఏడేళ్ల తర్వాత తాను ఈ ప్రాంతాన్ని సందర్శించడం, బుద్ధ పౌర్ణమి నాడు ఇక్కడ ఉండటం ఆనందంగా ఉందన్నారు. అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు పాఠ్యాంశాలను మార్పు చేయడంతో పాటు, విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు కూడా అందిస్తున్నామని లోకేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్‌సీఈఆర్టీ సహకారంతో ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా పాఠ్యాంశాలను తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. బోధనా పద్ధతులపై అధ్యయనం చేసేందుకు అత్యుత్తమ ఉపాధ్యాయులను ఫిన్‌లాండ్ వంటి దేశాలకు పంపుతున్నామని వివరించారు. 'టీచర్-స్టూడెంట్-అవుట్‌కమ్' అనే విధానంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. 'బడి కోసం' కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## ఆధారాలతో సహా అన్నీ బయటపెడుతాం

పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆధారాలతో సహా తాము బయట పెట్టామని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ లో 25 టెండర్ లను ఎక్సెస్ టెండర్లతో కొందరికి మాత్రమే కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని ఆనాడే చెప్పినట్లు తెలిపారు. తాము చెప్పిందే నిజమైందని, హ్యామ్ మోడల్ రోడ్ల టెండర్లో 25 శాతం ఎక్సెస్ తో టెండర్ వేశారని ఆరోపించారు. శుక్రవారం ఆయన ఈ అంశంపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని అన్నారు. ఆర్ అండ్ బీ లో రూ. 11 వేల కోట్లకు టెండర్ పిలిస్తే ఎక్సెస్ తో కలిసి దాదాపుగా రూ.15 వేల కోట్ల వరకు, పంచాయతీరాజ్ లో రూ.6 వేల కోట్లతో టెండర్ పిలిస్తే దాదాపుగా రూ.7 నుంచి రూ.8 వేల కోట్ల వరకు అవుతోందన్నారు. ఎక్సెస్ టెండర్ వల్ల రూ. 5 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. హ్యామ్ మోడల్ రోడ్ల కోసం 60 శాతం బ్యాంకు నుంచి అప్పు తెచ్చి 30 ఇన్స్టాల్ మెంట్ లో 15 సంవత్సరాల పాటు వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజల పై తీవ్రమైన భారంతో పాటుగా రాబోయే ప్రభుత్వాలపై ఊహించని భారం పడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా చేసే అప్పులతో పాటుగా, పరోక్షంగా అప్పులు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ టెండర్ లలో 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల కోసం మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇది జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి పోరాడాడని గుర్తుచేశారు. అప్పుడు అలా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చాడని ఎద్దేవా చేశారు. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొబిలైజేషన్ అడ్వాన్సులు విధానాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు. తమ హయంలో 5 శాతం కంటే ఎక్కువగా టెండర్ ఉంటే వెంటనే రీ కాల్ చేసేవాళ్ళమని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం టెండర్ ఎక్సెస్ వేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎక్సెస్ టెండర్ లను వెంటనే రద్దు చేయాలని, టెండర్లన్నీ రీ కాల్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోందని.. ఇదే విషయాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆధారాలతో సహ మేము వివరించామన్నారు. రేవంత్ రెడ్డి ఇవ్వాళ ఉంటాడు, రేపు పోతాడని... ఎక్సెస్ టెండర్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుందన్నారు. ఈ టెండర్లలో ఒక కంపెనీకి 15 టెండర్ లు దక్కబోతున్నాయని... త్వరలోనే ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడుతామని హెచ్చరించారు. ఆర్ అండ్ బీ లో రిటైర్ అయిన చీఫ్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు, పంచాయితీ రాజ్ చీఫ్ ఇంజనీర్ జోగారెడ్డి పదవి కాలం పొడిగించి ఈ టెండర్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారని... ప్రధానమైన ఇంజనీరింగ్ లో ముఖ్యమైన అధికారులను ఎక్స్ టెన్షన్ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అడ్వైజర్లు ఉండరని, ఎక్స్ టెన్షన్ ఉండదన్న సీఎం... అధికారంలోకి రాగానే ప్రధానమైన ఇంజనీరింగ్ శాఖలో అధికారులను ఎక్స్ టెన్షన్ ఇస్తున్నారని విమర్శించారు. ఆరోపణలు చేశారు. సెక్రటేరియట్ బిల్డింగ్ అద్దాల కోసం రూ. 2400 కోట్లు కేటాయించడమేంటని సజ్జల ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల కోసం డబ్బులు లేవంటున్నారని, కానీ భవనాల కోసం ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు. అమరావతి భవన నిర్మాణాలను తన సంపద సృష్టికి చంద్రబాబు వాడుకోవాలనుకుంటున్నారని ఆరోపించారు. కృష్ణా నదిలా చంద్రబాబు భ్రమరాతికి నిధులు పారుతూనే ఉంటాయని ఎద్దేవా చేశారు. ప్రజలకు పని కొచ్చే పనులపై కేబినెట్ ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు. కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయం పదో తరగతి ఫలితాల్లో ఘన కీర్తి



కూకట్పల్లి, బాలాజీ నగర్ :: పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల, బాలాజీ నగర్, కూకట్పల్లి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విశిష్ట విజయాన్ని అందుకొని తమ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు.విజేతలలో ఎస్. జిజ్ఞాస (592), ఎం. మనస్వి (591), బి. నిహిత్ (590) అత్యుత్తమ మార్కులతో ముందంజలో నిలిచారు. అలాగే 580కు పైగా 26 మంది, 570కు పైగా 66 మంది, 560కు పైగా 99 మంది, 550కు పైగా 135 మంది, 540కు పైగా 169 మంది, 500కు పైగా 235 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల శాతం శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబరిచింది.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య ప్రతినిధి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సమిష్టి కృషి వల్లనే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీల మాట్లాడుతూ విద్యార్థుల కృషి ఫలితమే ఈ ఘన విజయం అని, నిరంతర ప్రయత్నంతో మరింత ఉన్నత స్థాయిని చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మజ, మురళీకృష్ణ, శ్రీనివాస్, కిరణ్ కుమార్, దుర్గారావు, సంతోష్ కుమార్, త్రివేణి తదితరులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

# అర్హతే కొలమానం రాజకీయాలకు తావులేదు

**– త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇళ్ల మంజూరు**

**– కూసుమంచి ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించి పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పారదర్శక పాలనను ప్రజల గడప వద్దకే తీసుకెళ్తున్నామని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.?పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి నిర్వహిస్తున్న ఈ ప్రజా దర్బార్లలో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును రాజకీయ పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. సాదా



బైనామా, నిషేధిత జాబితా , భూమి రికార్డుల వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా సంక్షేమ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని, ఇందులో ఎలాంటి జాప్యానికి తావులేదని స్పష్టం చేశారు. ?ప్రజా దర్బార్లలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసమే దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణ నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ



చేస్తోందని, మే నెలాఖరు నాటికి రెండో దశ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామని, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 25 లక్షల మందికి రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరానికి 12 వేలకు పెంచడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని గుర్తుచేశారు. మే 5 నుంచి 7 వరకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణం క్షణం భయం భయం మద్దులపల్లి మార్కెట్ లో రైతుల ఆవేదన

**– వాతావరణ మార్పులతో రైతుల గుండెల్లో రైళ్లు**

ఖమ్మం , ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ లో మొక్కజొన్న పండించిన రైతు గోస వర్ణనాతీతం. ఖమ్మం రూరల్ మండలంలోని అనేక గ్రామంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వాతావరణ మార్పులతో ప్రతి క్షణం భయాందోళనలో జీవిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక వైపు ఎండలు, మరోవైపు అకాల వర్షాలు రావడం వల్ల పంటల భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది. పంట కోసం అప్పులు చేసి కష్టపడి పండించిన రైతులు ఇప్పుడు ఆకాశాన్ని చూస్తూ దేవుణ్ణి ప్రార్థించే పరిస్థితి ఏర్పడింది. "క్షణం క్షణం వాతావరణం మారుతుంటే మా గుండెల్లో గుబులు పెరుగుతోంది" అని రైతులు చెబుతున్నారు.ఇక ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మద్దులపల్లి సమస్యలు తీవ్రంగా కనిపిస్తున్నాయి. ధాన్యం సంచులు సరిపడా అందక రైతులు అవస్థలు పడుతుండగా, సంచులు వచ్చినా వాటిని లోడ్ చేసేందుకు లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంట నష్టాల భయం, అప్పుల భారం కారణంగా రైతులు మానసిక వత్తిడికి గురవుతున్నారని రైతులు చెబుతున్నారు. అయితే ఈ సమస్యలపై అధికారులు స్పందించకపోవడం రైతుల్లో అసంతృప్తిని పెంచుతోంది."మేము ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులు ఒక్కసారైనా మద్దులపల్లి మార్కెట్ ను సందర్శించి పరిస్థితులను పరిశీలించాలి" అని ఖమ్మం రూరల్ మండలం కు చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట పాడైపోతే తమకు దిక్కెవరు అని వారు ప్రశ్నిస్తున్నారు.రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఐదు లారీలు, ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు

కొత్తగూడెం, నేటి శుభోదయ ::: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు,ఒక జేసిబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను,దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ,బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు, ఒక జెసిబీను స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# రైతుల పంటను కొనుగోలు చేయలేని చెత్త, దద్దమ్మ, చలనం లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**– జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు జరిగిన ఉపయోగం శూన్యం – కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయంపై ప్రణాళిక, చిత్తశుద్ధి లేదు**

**– రైతులు కదిలితేనే కొనుగోలు కేంద్రాలు వచ్చాయి**




ఖమ్మం , బోనకల్, నేటి శుభోదయ ::: రైతుల పంటను కొనుగోలు చేయలేని చెత్త, చేతకాని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపై ఏమాత్రం ప్రణాళిక లేదని, రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శల వర్షం కురిపించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం, రావినూతల సొసైటీ పరిధిలోనే కొనుగోలు చేసి కల్లాలలో నిల్వ ఉన్న మొక్కజొన్న బస్తాలను, కల్లాలలో ఉన్న మొక్కజొన్నలను ఆదివారం పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోవిందాపురం ఎల్, రావినూతల మొక్కజొన్న రైతులు తమ బాధలను వారికి సవివరంగా వివరించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ మొక్కజొన్నలను కొనుగోలు చేయకుండా తమను కొనుగోలు కేంద్రం అధికారులు, ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను వారికి వివరించారు. తామే బస్తాలు తెచ్చుకుంటున్నామని చివరికి లారీలు కూడా తామే తెచ్చుకుంటున్నామని రైతులు వారికి వివరించారు.రైతుల సమస్యలను వారు సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగానే బోనకల్ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటించారన్నారు. కానీ మొక్కజొన్నలను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఘాటుగా విమర్శలు వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి తప్పుకొని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లో మొక్కజొన్న రైతుల పరిస్థితి ఈ విధంగా ఉండటంతో ప్రతి రైతు కన్నీరు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా నియోజకవర్గాలలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. రైతులే బస్తాలు కొనుగోలు చేసుకుని తెచ్చుకుంటున్నారని, చివరకు లారీలను కూడా రైతులే కిరాయి చెల్లించి తెచ్చుకునే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని విమర్శించారు. లారీ డ్రైవర్ బస్తా కి రూ. 40 రూపాయలు వసూలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు కళ్ళు లేవా? ఉంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మాట్లాడితే ముఖ్యమంత్రి ఫీచర్ సిటీ అంటున్నారని, రైతుల గురించి పట్టించుకోవటం లేదని విమర్శించారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఊక దంపుడు ఉపన్యాసాలు చేసిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు అన్నీ కష్టాలనే ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ మండలంలో కొనుగోలు కేంద్రాల పరిధిలో కల్లాలలో వేలాది బస్తాలు, మొక్కజొన్నలు ఉన్నాయన్నారు. ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంటే రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అయినా ప్రభుత్వం చలించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరత, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కొరత, మొక్కజొన్నల కొనుగోళ్ళు పై పరిమితి విధిస్తూ రైతులను ఆర్థికంగా తీవ్రంగా నష్టపరుస్తుందని విమర్శించారు. ఆరు గాలం అనేక కష్టాలు పడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తుందన్నారు. గోడౌన్ల సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలకు గతంలో ఏ గతి పట్టిందో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా భవిష్యత్తులో అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. రోజు రోజుకి వాతావరణంలో వస్తున్న మార్పులకు అన్నదాతలు తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి జిల్లాలో ఉన్నప్పటికీ రైతులకు జరిగిన ఉపయోగం మాత్రం శూన్యం అన్నారు.రైతులందరూ కదిలితేనే బోనకల్ మండలానికి మొక్కజొన్న కనుగోల కేంద్రాలు మంజూరయ్యాయని, మరల రైతులు కదిలితేనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు కదులుతాయని, రైతుల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారి వెంట గోవిందాపురం ఎల్ సర్పంచ్ మంద కరుణ, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, రైతులు మాదినేని వీరభద్రరావు, జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణరావు, దొండపాటి సత్యనారాయణ, జోనిబోయిన గురవయ్య, ఎర్రగాని నాగరాజు, షేక్ నన్నేసాహెబ్, గుగులోత్ నరేష్, గుద్దూరి ఉమ, గుద్దురి వెంకట నరసయ్య రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో భాగంగా ఆరూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల

**సామూహిక గృహప్రవేశాలు ఘనంగా నిర్వహణలి**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట మండల పరిధిలోని ఆరూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలనలో భాగంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లకు సమూహిక గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ౧+××జ చైర్పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి లబ్ధిదారులకు ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సర్పంచ్ నాయికోటి లావణ్య -- మధు మాట్లాడుతూ, ఇంకా అర్హులైన వారందరికీ రెండో విడతలో





ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు మిగిలి ఉంటే, వారు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, హౌసింగ్ ఏఈ రేష్మా, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిద్ధన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మధు, ఉప సర్పంచ్ విఠల్, వార్డు సభ్యులు భారత్, భాగ్యలక్ష్మి, అంజయ్య,మన్నే నాగేశ్, పద్మ, భారతమ్మ, రమేష్, లక్ష్మి, నాగేశ్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ ఎమ్మెల్యే అందరితో కాసేపు మాట్లాడారు.చింత సాయినాథ్ , మాజీ మున్సిపల్ వైస్



చైర్మన్ చింత గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు , మాజీగ్రాజ పాండు, కౌన్సిలర్ విజయ్, చిక్కుల మల్లేశం , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శు భోదయ),సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# భద్రాచలం నూతన డీఎస్పీగా అరుణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),భద్రాచలం డివిజన్ నూతన డీఎస్పీగా అరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టే ముందు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా తన సేవా కార్యక్రమాలను ఆధ్యాత్మికంగా ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అరుణ్ కుమార్ మాట్లాడుతు, భద్రాచలం వంటి సున్నిత ప్రాంతంలో ప్రజల భద్రతే తన ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రాంతంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాలను పూర్తిగా అరికట్టడం, ముఖ్యంగా గంజాయి రవాణా, అక్రమ మద్యం, సైబర్ నేరాలు, జూదం వంటి కార్యకలాపాల పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, రాత్రి వేళల్లో పటిష్టమైన పహారా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇకపోతే, పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. సిబ్బంది సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. భద్రాచలం ప్రాంత ప్రజలు నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని, నేరాల నియంత్రణలో మంచి మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# దుస్తులు,సామాన్లు పంపిణి




మధిర, నేటి శుభోదయ ::: వంటరీజీవితాలు కొంతమంది, మధ్య తరగతి కుటుంబాలు కొంతమంది, సంచార జీవనం కొంతమంది వీరికి "మేమున్నామనీ –మీకేమి కాదు "అని కొండంత భరోసా ఇస్తున్నా మధిర నియెజాకవర్గ ప్రాంత దాతలు, వివిధ దయార్ద హృదయలు వివరాల్లో కీ వెళితే ... మధిర పట్టణ అజాద్ రోడ్డులో సంఘ సేవకుడు మధిర ఆశ మిత్ర లంకా కొండ య్య బృందం నిర్వహిస్తున్న మహాత్మా గాంధి ఉచిత పాత బట్టలు కేంద్రం, హెల్పింగ్ హోమ్ ద్వారా వివిధ దయార్ద హృదయ లు వితరణగా కొండ య్య గృహం వద్ద వితరణ చేసిన దుస్తులు, అదనపు వస్తువులు (గృహోపకారణలు )ను ఆదివారం కొండయ్య గృహం వద్ద పంపిణీ చేశారు. ఈ మానవతా సేవా కార్యక్రమం నకు స్పాందించిన వివిధ దాతలు కాకతీయ ఖమ్మ జన సేవా సమితి సభ్యులు విశ్రాంతి హెడ్ మాస్టర్ యంద్రపల్లి పద్మావతి, తొర్లపాడు పి యస్ ఉపాధ్యాయ లు నిమ్మగడ్డ గోపీచంద్ అదే విధంగా రైతు కుటింభికులు కొంకా సుమతి, వెల వెల శ్రీనివాస్ రావు దంపతులు, ప్రముఖ టీడీపీ నాయుకులు వెలగపూడి సురేంద్ర, సీనియర్ న్యాయవాది బస్వరాజు శ్రీ కృష్ణా వాసు దేవారావు కొంతమంది అజ్ఞాత దాతలు దయార్ధ హృదయంతో సామానులు, దుస్తులు వితరణ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ హెల్పింగ్ హోమ్ కార్యక్రమంనకు సహా కరిస్తున్న ప్రతి ఒక్కరు కూ లంకా కొండయ్య హృదయ పూర్వక కృతజ్ఞతలు పత్రిక ముఖంగా పేరు పేరునా తెలియజెస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు తాళ్లూరు బాలరాజు (ఎన్టీర్ జిల్లా మైలవరం ),జీ రాజు, బొబ్బిల్లా పాటి కోటయ్య, లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన హోంగార్డ్ సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండ గానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళు లర్పించారు.ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఇందిరమ్మ ఇల్లు కై తిరుగుబాటు తప్పదు - మహిళా సమాఖ్య నేత ఏపూరి లతా దేవి




కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు విస్మరిస్తే ప్రభుత్వ పాలకుల పై మహిళలు తిరుగుబాటు చెయ్యక తప్పదని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం మార్కపుడి రమాదేవి అధ్యక్షతన జరిగిన కొణిజర్ల ఎంపీటీసీ- 1 మహిళా గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నిరుపేదలకు ఇల్లు ఇవ్వకపోవడంతో చాలామంది నిరుపేదలు ఇల్లు లేక, ఇళ్ల స్థలాలు లేక అరులేని వారికి పెన్షన్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మే 16న వైరా పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22 వ మహాసభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. నిరుపేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళాపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో మహళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పోటు కళావతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు చల్లా నాగమణి, గుడ్డుగొర్ల శ్రీనివాస్ రావు, మార్కాపూర్ రమాదేవి మార్కాపూర్ రమాదేవి, మరియమ్మ, సువార్త ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్ల గ్రామ మహిళా సమాఖ్య కమిటీ ఎన్నిక



కొణిజర్ల, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య కొణిజర్ల గ్రామ వన్ కమిటీ అధ్యక్షులుగా మరియమ్మ, ప్రధాన కార్యదర్శిగా మార్కపుడి రమాదేవి తోపాటు 17 మంది కమిటీ సభ్యులను గ్రామ శాఖ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సినీ నటుడు బండ్ల గణేష్ కూతురును అశ్వీరదించిన నామ నాగేశ్వరరావు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కూతురి నిశ్చితార్థ వేడుక ఆదివారం హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమానికి పలువురు సినీ రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు

## ట్రైబల్ మ్యూజియం సందర్శించిన కేయూ ప్రొఫెసర్స్ బృందం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు చాలా అద్భుత ఉన్నాయని, గిరిజన అభివృద్ధి కొరకు పాటుపడడమే కాక వారి సంస్కృతిని ప్రతిబింబించేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్ కు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మదర్ తెరిస్సా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్రం విభాగం ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ వెంకయ్య, బోటనీ విభాగము డాక్టర్ కరుణాకర్ రావు మరియు డాక్టర్ ఆశీర్వాదం మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను మరియు



కళాకృతులను పరిశీలించినారు. మారుమూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు మరియు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను నిరోధించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును పరిష్కరిస్తాం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**
**- మద్దతు ధరకు పంటల కొనుగోలు**
**- రైతు భరోసా, రుణమాఫీ -- రైతు సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం.**
**- సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ.**
**- కూసుమంచిలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులను పంపించి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల వద్దకే పాలన తీసుకెళ్తున్నామని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా దరఖాస్తులు స్వీకరించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.గత 2.4 సంవత్సరాల్లో పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని, వాటిని మరింత ప్రజలకు చేరువ చేయడానికి 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చేపట్టామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌లో 10 నుంచి 12 గ్రామాలను ఏర్పాటు చేసి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును పార్టీలకతీతంగా పరిష్కరిస్తామని, కొన్ని దరఖాస్తులను ఇక్కడే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. సాదా బైనామా, భూమి రికార్డు సమస్యలు, నిషేధిత జాబితా సమస్యలు వంటి వాటికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రతి ప్రజా దర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు. మే నెలాఖరులో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, మూడవ, నాలుగవ దశల్లో కూడా ఇళ్లు మంజూరు కొనసాగుతాయని, ప్రతి అర్హుడికి ఇల్లు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ దరఖాస్తుల్లో ఇప్పటికే వందల సంఖ్యలో పరిష్కారం చూపామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఈ సంవత్సరం భారీగా దిగుబడి వచ్చిన వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పంటలు కొనుగోలు చేసిన వెంటనే వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, రైతు భరోసా క్రింద ఎకరానికి సహాయాన్ని 10 వేల నుంచి 12 వేలకు పెంచామని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని తెలిపారు. మే 5 నుంచి 7 వరకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి క్లస్టర్‌కు 1500 నుంచి 2000 వరకు దరఖాస్తులు అందుతున్నాయని తెలిపారు. ఈ రోజు కూడా అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడం మంత్రి నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగజ్యోతి మాట్లాడుతూ గతంలో తాము ఒకే గదిలో నివసిస్తూ ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇల్లు మంజూరై నిర్మాణం పూర్తయిందని, బిల్లులు సకాలంలో వచ్చాయని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలు కూడా అందాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు..



# మంత్రి మనసు వెన్న- స్పందన మెరుపు తీగ

**- ఎడమ కాలు లేని ఓ మహిళకు 'పొంగులేటి' అభయం**
**- 120 నిమిషాల్లోనే అందిన వీల్ చైర్**
**- ప్రజా దర్బార్‌లో బాధితురాలికి అండగా నిలిచిన మంత్రి**
**- క్షేత్రస్థాయిలో సత్వర పరిష్కారం**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: అధికారం అంటే ఆజ్ఞాపించడం కాదు. ఆపదలో ఉన్నవారి కన్నీరు తుడవడమేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. సామాన్యుల సమస్యలను నేరుగా వినేందుకు ఆయన నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' ఒక నిరుపేద మహిళ జీవితంలో కొత్త వెలుగులు నింపింది. ఎడమ కాలు లేక, కనీసం అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న ఓ బాధితురాలి ఆవేదన చూసి చలించిన మంత్రి. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆమెకు ఊతమిచ్చారు.

### - కదిలించిన దీనగాథ

మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన షేక్ షకీనా అనే మహిళకు ఎడమ కాలు లేదు. నడవలేక, తన పనులు తాను చేసుకోలేక నిత్యం నరకయాతన పడుతున్న ఆమె, ఆశగా ప్రజా దర్బార్‌కు చేరుకుంది. తన దీనస్థితిని మంత్రి పొంగులేటికి వివరిస్తూ "అయ్యా నా కాలు లేక బతుకు భారమైంది. ఒక చక్రాల కుర్చీ ఉంటే ఎవరి మీద ఆధారపడకుండా నా పనులు నేను చేసుకుంటాను" అని వేడుకుంది. ఆ మహిళ ఆర్తిని చూసిన మంత్రి మనసు వెన్నలా కరిగిపోయింది. "అమ్మా దిగులు పడకు, నేనున్నాను" అని భరోసా ఇచ్చారు.

### - మెరుపు వేగంతో భరోసా

మంత్రి ఆదేశం మెరుపు తీగలా పనిచేసింది. విన్నపం అందిన కేవలం 120 నిమిషాల్లోనే అధికారులు కొత్త వీల్ ఛైర్‌ను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో మంత్రి పొంగులేటి స్వయంగా ఆమె పక్కన నిలబడి, ఆత్మీయంగా పలకరిస్తూ వీల్ ఛైర్‌ను అందజేశారు. సమస్య చెప్పిన కొద్దిసేపటికే పరిష్కారం లభించడంతో ఆ మహిళ కళ్లలో మెరిసిన ఆనంద బాష్పాలే పొంగులేటి ప్రజా పాలనకు నిదర్శనంగా నిలిచాయి.



### - సర్వత్రా హర్షం

తక్షణమే స్పందించి తనకు అండగా నిలిచిన మంత్రికి షకీనా మనసారా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తున్న మంత్రి పొంగులేటి తీరుపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది.

## మేడే సందర్భంగా కార్మిక నాయకులను సన్మానించిన రివర్ సైడ్ రోటరీ క్లబ్ నాయకులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),"మే డే" ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించు కుని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ నాయకులు ఐటిసి పిఎస్పీడీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఎవరి సంపాదన, ఎవరి కుటుంబం వారిది అంటూ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలతో నిండినటువంటి ప్రస్తుత సమాజంలో, తోటి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారి హక్కులను కాపాడేందుకు తమ సమయాన్ని వెచ్చించి కా కాంట్రాక్టు కార్మికుల తరపున పోరాడుతున్న కాంట్రాక్టు కార్మిక నాయకులైన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాటీ సోమిరెడ్డిని, జేఏసీ జాయింట్ కన్వీనర్లు అయిన సానికొమ్ము రామచంద్రారెడ్డి, సర్వేశ్వరరావు, బల్లెం నాగయ్య, ఎస్కే పాషా తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మాజీ రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ మరియు ప్రస్తుత రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ అధ్యక్షులు డాక్టరేట్ భూశిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, నాయకత్వం అనేది కత్తి మీద సాము వంటిదని డాక్టరేట్ డా బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. సందర్భాన్ని బట్టి స్పందించాలని, తాము పనిచేసే కంపెనీ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కార్మికుల ఇబ్బందులను హక్కులను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లి, యాజమాన్యాన్ని ఒప్పించి తమను నమ్మిన కార్మికులను మెప్పించే విధంగా సామరస్య వివాద రహిత ఒప్పందాలను చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టరేట్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా నాయకులు డాక్టర్ మడిపెద్ద రమేష్ , రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ కాబోయే అధ్యక్షులు రొటేరియన్ ధనకొండ రాఘవయ్య భవిష్యత్తు రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ అధ్యక్షులు బాచినేని రామకృష్ణ రోటరీ సభ్యులు రవికుమార్ తదితరులతో పాటు మాజీ మండల కాంగ్రెసు అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మరియు అనేకమంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు

## నేడు నిర్వహించు మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- 93 కంపెనీల భాగస్వామ్యంతో 4000కు పైగా ఉద్యోగ అవకాశాలు లభ్యం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మే 4న ఉదయం 9 గంటల నుండి ఎస్.ఆర్.గార్డెన్స్, ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 93 కంపెనీలు పాల్గొంటున్నాయని, 4000కు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా, తయారీ, మార్కెటింగ్, టెలికమ్యూనికేషన్, కస్టమర్ కేర్, లాజిస్టిక్స్ తదితర విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.జిల్లాలోని యువతకు నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం ఈ జాబ్ మేళా ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ నేపథ్యంలో 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, టెన్త్ ఇంటర్, ఐటిసి, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ తదితర అర్హతలు కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులుతమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దాద్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

**అర్హులైన పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుంది**
**కాంగ్రెస్ పార్టీరాష్ట్ర యువజన నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)మే 3:మంచాల మండలం దాత్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి నిర్మాణం కావటంతో నేనావత్ వాణిశ్రీ నరేష్ నాయక్ ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఇబ్రహీంప ట్నంఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం పేద ప్రజలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటూ పేద ప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజాపాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నగొప్ప ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రెండు న్నర సంవత్సరాలలో ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలో ఇబ్రహీంపట్నంఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారె డ్డి ప్రతి గ్రామంలో ఎన్నోఅభివృద్ధి పనులు చేశారుఅన్నారు కొత్తగా మంచాల మండలంలో చెన్నరె డ్డి గూడ ఆగపల్లి చీదేడ్ గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉందని మూడు గ్రామాల ప్రజలు కోరడంతో వెంటనే అధికారంతో మాట్లాడి విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణాల కోసంభూమి కేటాయించి నిధు లు మంజూరు చేయించాడు అన్నారు కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అర్హు లైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు అ ర్హులైన ప్రతిపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుంది అ న్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు పాలకుర్ల శేఖర్ గౌడ్ దాద్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ్ శేఖర్ గౌడ్ మంచాల మండలం సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల శ్రీధర్ జాటోత్ రాజునాయక్ గ్రామపంచాయతీ 6వవార్డు సభ్యుడు మందుల పావని జంగయ్య మా మి డిపల్లి శ్రీనివాస్ నేనావత్ రాజు జాటోత్ రవి నేనావత్ రమేష్ జైపాల్ పి రవీందర్ గణేష్ తదితరు లు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాత్రికేయులకు ప్రపంచ పత్రిక దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్థభం, ప్రజల స్వరాన్ని వినిపించే ప్రతిబింబం,నిజాన్ని నిగ్గు తేల్చే నిశ్శబ్ద తరంగం,సమాజానికి దారి చూపే జ్ఞానదీపం, సత్యం నిలిచేలా,స్వేచ్ఛ నిలబడేలా అక్షరసేద్యం చేస్తున్న పాత్రికేయులందరికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

సోమవారం - 04 -మే-2026

# అయ్యం(ం)గారి, పాట సొగసా



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: గౌరవప్రదమైన వ్యక్తి,ఇంటి సౌందర్యాన్ని సూచిండానికి 'జియ్యంగార్' అనే పద ప్రయోగం చేస్తారు.మఠాధిపతి,ఆచార్యుడు అనే అర్థాలు కూడా ఇది సూచిస్తుంది. 2005 లో విడుదలైన అపరిచితుడు అనే చిత్రం కోసం సినీ గేయ రచయిత భువనచంద్ర 'జియ్యంగారి ఇంటి సొగసా-నీ వంటి తరుణి పుడమిలో లేదె-ఇకపై పుడితే అది మన పాపే..'అంటూ పల్లవి ప్రారంభంలో జియ్యంగారి పదాన్ని జోడించి సాహిత్యాన్ని అందించగా,క్లాసికల్ టచ్ తో కొంచెం వెస్టన్ బీట్ ను కలగలిపి హిందోళలం రాగంలో హారిస్ జైరాజ్ స్వరకల్పన చేశారు.విలక్షణ గాయకులు కె జె ఏసుదాస్, తెలుగమ్మాయి,పాడుతా తీయగా ఫేం హరిణి హృద్యంగా ఆలపించిన గీతాన్ని ఇటీవలి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా జరిగిన స్వరమాధురి ఈవెంట్ లో గాయనీగాయకులు ముదుంబై లక్ష్మీనారాయణ చార్యులు,వంజా మాలతినాయుడు గానం చేశారు.

క్లిష్టమైన ఈ గీతాన్ని లక్ష్మీనారాయణ సులువుగా పాడారు.క్లాసికల్ మ్యూజిక్ లో ప్రవేశముండడంతో శృతి,లయ,తాళ బద్ధంగా గమక శుద్ధితో ఆయన గళం నుంచి జాలువారిన గీతం అలరించింది.ఆయనకు సహ గళాన్ని గాయని మాలతినాయుడు అందించి ఈ యుగళ గీతానికి మరింత సొబగులు అద్దారు.పాటకు నిండుదనంతెచ్చారు.ఈ పాటకు ఇద్దరూ పూర్తి న్యాయం చేశారని,ప్రాణ ప్రతిష్ట చేశారని ప్రేక్షకుల ప్రశంసించారు.హాజరైన ప్రేక్షకులందరూ స్పందించిన తీరే ఇందుకు నిదర్శనం. నాటి స్వరవల్లరిలో ఈ పాట హైలైట్ గా నిలిచిందని కితాబులిచ్చారు. లక్ష్మీనారాయణ గతంలో నిరీక్షణ చిత్రంలోని చుక్కల్లే తోచావే-ఎన్నెల్లే కాచావే-ఏడపోయావే అనే జేసుదాస్ పాటను లక్ష్మీనారాయణ కర్ణపేయంగా ఆలపించడం ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది.రుద్రవీణ సినిమాలోని లలిత ప్రియ కమలం విరిసినది-కన్నుల కొలనిని అనే జేసుదాస్,చిత్రలు పాడిన క్లాసికల్ ద్విగళ గీతాన్ని ఆలపించి మన్నన పొందారు.బరువైన పాటలు,భావ స్ఫోరక గీతాలు వినిపించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.దీంతో మహబూబాబాద్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడై అందరిచేత అయ్యగారిగా గౌరవించబడే లక్ష్మీనారాయణ జేసుదాస్ పాటల గాయకునిగా గుర్తింపు పొందారు.

## నేడు కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఏన్కూరు, నేటి శుభోదయ::రైతులు పండించిన మొక్కజొన్న,ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ నేడు ఖమ్మం కలెక్టరేట్ ముందు రైతు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఏన్కూర్ లో రైతు సంఘం వైరా డివిజన్ కమిటీ సమావేశం రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన ఏన్కూర్ లో జి.వి.ఆర్ నివాసంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న దాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందని ఆయన ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా కింటాకు ఐదు నుంచి పది కేజీల వరకు తారం పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలులో కూడా ప్రభుత్వం వైఫల్యం కనబడుతుందని తక్షణమే రైతులు పండించిన మొక్కజొన్నలను కూడా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వైరా నియోజకవర్గ పరిధిలో భూములు సాగు చేసుకుంటున్న రైతులకు 50% మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని మిగిలిన రైతులు కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం వలన రైతులకు రైతుబంధు రాక, రైతు బీమా వర్తించకపోగా, బ్యాంకు లోన్లు కూడా రాక, ఎరువులు, విత్తనాలు కొనే సమయంలో కూడా పాస్ పుస్తకాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. కాబట్టి పహానిలో ఉండి, గత కొంతకాలంగా సాగులో ఉన్న రైతులందరికీ తక్షణమే పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చే వరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా లక్ష్మా,సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ బొంతు సమత దొంతబోయిన నాగేశ్వరరావు, గుడ్ల వెంకటేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు,కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, గుండా సత్యనారాయణ రెడ్డి, ఏర్పుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా

## జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు





నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. 03.05.2026న నిర్వహించబడుతున్న నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ తారా డిగ్రీ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -- పోతిరెడ్డిపల్లి, కేంద్రీయ విద్యాలయం (ఒర్డినెన్స్ ఫ్యాక్టరీ) పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరవడానికి అనుమతిలేదని, అదేవిధంగా సెక్షన్-163 బి.యన్.యస్.ఎస్ (సెక్షన్-144 సి.ఆర్.పి.సి) అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

## హస్నాబాద్ లో వాటర్ సమస్యకు ప్రజాదర్బార్ తో పరిష్కారం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో గత 25 సంవత్సరాల క్రితం వేసినటువంటి వాటర్ పైప్ లైన్ లో వాటర్ పదేపదే లీక్ కావడం వలన గ్రామ ప్రజలకు సరిపడా నీరు అందించడం కష్టంగా మారింది. దీనిని గమనించిన గ్రామ సర్పంచ్ ఈ సమస్యకు పరిష్కారంకొరకు సుబ్లేడ్ లో జరిగిన ప్రజా దర్బార్ లో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు . దీనిపై స్పందించిన మంత్రి వెంటనే నూతన పైప్ లైన్ శాంక్షన్ చేయడం జరిగింది.దీనికి సంబంధించి ఆదివారం ఆర్ ఎస్ డబ్ల్యూ ఎస్ ఏఈ హస్నాబాద్ గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పైపులైన్ కొరకు వ్యయాన్ని అంచనా వేయడం జరిగింది. మా యొక్క సమస్యను అర్థం చేసుకొని వెంటనే స్పందించి నూతన పైపులైను సాంక్షన్ చేసిన మంత్రికి హస్నాబాద్ గ్రామ పాలకవర్గం వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సత్తిరెడ్డి, మోటపోతుల శ్రీను, మెడికల్ భాస్కర్, పల్లి వినోద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పత్రికా

## స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రత్న కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం నందు జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ బి కె 11/2025 ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాల పైన చర్చించి తీర్మానం చేయడమైనది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల సంక్షేమం, మరియు ఇతర సమస్యలపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రత్న కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే 03 వ తేదీన "అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని" జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. 1991 లో యునెస్కో సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు ఈ దినోత్సవాన్ని మే 03 న ప్రతి ఏటా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో తీర్మానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మే 3 న పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా నిర్వ హించాలని పిలుపు ఇచ్చింది. పత్రికా స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛ కు నేడు ఎదురవుతున్న సవాళ్లు, ప్రమాదాల గురించి పౌర సమాజానికి, ప్రభుత్వాలకు గుర్తు చేయడం, స్వేచ్ఛా పరిరక్షణకు పోరాడటం, మీడియా సంస్థల పై, సిబ్బంది పై పెరిగి పోతున్న నిర్బంధాలు, దాడులు, హత్యలు, గురించి సమాజం దృష్టిలో పెట్టడం, జర్నలిస్టుల భద్రత పై ప్రత్యేక చట్టం కోసం ఒత్తిడి తేవడం, వృత్తిలో ఆదర్శ ప్రాయ మైన కృషి చేసిన మహనీయులను గౌరవించుకోవడం, విధి నిర్వహణ లో అసువులు బాసిన పాత్రికేయులను స్మరించుకోవడం వంటివి ఈనాటి దినోత్సవం లోని ముఖ్య అంశాలు. వివిధ దేశాలలో పత్రికా స్వేచ్ఛ స్థితి గతుల గురించి ఒక ఇండెక్స్ ను కూడా విడుదల చేస్తారు. మే 3 కోసం ప్రతి ఏటా యునెస్కో ఒక థీమ్ ను ప్రకటిస్తుంది.ఈ దినోత్సవానికి సంబంధించిన అంతర్జాతీయ స్థాయి కార్య క్రమం మే1 నుండి 3 వరకూ ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా లో జరుగుతోంది. జర్నలిజం లో విశేష కృషి చేసిన వ్యక్తికి గాని, సంస్థకు గానీ అవార్డ్ ను యునెస్కో అంద చేస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను స్థాపించిన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవంగా మన దేశం లో ప్రెస్ కౌన్సిల్ పిలుపు మేరకు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పాదమైన పాత్రికేయం స్వేచ్ఛ గా సమాజ శ్రేయస్సు పరిరక్షణలో గౌరవంగా ముందుకు సాగాలని కోరుకుంటూ మిత్రులు అందరికీ "అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ"దినోత్సవ శుభాకాంక్షలు సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జిల్లా కార్యదర్శి సతీష్ ట్రెజరర్ గోపి, సాయి కౌశిక్, సందీప్, వెంకటేష్ ,జిల్లా కమిటీ సభ్యులు బరిగెల భూపేష్, సతీష్, నాగయ్య, పోలయ్య, రాజేశ్వరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల స్వీయ గణన - 2027 లో

## ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి, మే 03:- జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ స్వీయ గణన ప్రక్రియ మే 10 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి కుటుంబం వినియో గించుకుని తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సమాచారం ఖచ్చితత్వం కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ లాగిన్ వద్ద తెలంగాణను ఎంపిక చేసి నమోదు చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలి. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై అండ్ ప్రొసీడ్ ను క్లిక్ చేయాలి. తరువాత నచ్చిన భాషను ఎంపిక చేసుకుని, జిల్లా, గ్రామం/పట్టణం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలి.మొబైల్లో లొకేషన్ ఆన్ చేసి, ఇంటి స్థానం వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాలి.ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలి.సబ్మిట్ చేసిన తర్వాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి వస్తుంది. దానిని స్క్రీన్ షాట్ తీసుకుని లేదా నోట్ చేసుకునిభద్రపరచుకోవాలి.మే 11 తరువాత గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు చూపిస్తే వారు ధృవీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. మన బాధ్యతగా మన సమాచారం స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు.

## సర్వర్ డౌన్ చేసిన ప్రభుత్వం

## -మొక్కజొన్న బస్తాలు లోడ్ చేసిన కదలని లారీలు

**- రైతు సంఘం నిరసన - వైరా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కి అవకాశం ఇవ్వాలి - సోమవారం ఖమ్మం లో రైతు ప్రదర్శన - తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు**



వైరా, నేటి శుభోదయ ::: మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం సర్వర్ నిలుపుదల చేయడం తో ఖమ్మం జిల్లాలో నిలిచిపోయింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అన్నారు.మొక్కజొన్న సాగు చేసిన రైతులు వివరాలు, దిగుమతి చేయాల్సిన గోదాములు వివరాలు సర్వర్ నిలుపుదల వలన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న బస్తాలు లోడ్ చేసిన లారీలు కు కొనుగోలు సిబ్బంది ట్రక్ సిట్ ఇవ్వకపోవడం తో రైతులు నిరసన వ్యక్తం చేశారు.శని, ఆదివారం లారీలు కొనుగోలు కేంద్రాల్లో నే నిలిచి పోయాయి. ఆదివారం ఖమ్మం జిల్లా లో కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను రైతు సంఘాల బృందాలు పరిశీలనలో భాగంగా వైరా మండలం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులను తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారం చేయాలి అని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎండ వేడిమి తీవ్రత పెరిగి ఖమ్మం జిల్లా లో కొన్ని మండలాలు రెడ్ జోన్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని మరోవైపు ఖమ్మం జిల్లా చూట్టూ వడగండ్ల వాన, పిడుగులు పడుతున్నా ప్రభుత్వం లో చలనం లేకుండా పోయింది అని అన్నారు, ఖమ్మం జిల్లా లో పండిన మొక్కజొన్నలు దిగుమతి చేయుటకు అవసరమైన గోదాములు ఖమ్మం, వైరా, మధిర, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో గోదాములు అందుబాటులోకి తీసుకు వచ్చి రైతులు ట్రాక్టర్లు తో కొనుగోలు కేంద్రాలు నుంచి ఎగుమతి కి అవకాశం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కు పరిష్కారం చూపాలని మే 4 సోమవారం ఖమ్మం జిల్లా పరిషత్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు రైతు సంఘాలు సమిష్టి గా నిర్వహిస్తున్న ప్రదర్శన రైతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరనేని అప్పారావు, నల్లమోతు రాజా బాబు, చంద్ర ప్రసాద్, చంద్ర వెంకట్రావు,అమరనేని సాంబశివరావు,ఆళ్ళ శ్రీనివాస్, గుమ్మా మురళి,చంద్ర రాము, రాజేంద్ర ప్రసాద్, వేమూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్-యూజీ 2026 పరీక్ష

## కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్-యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ (బిఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 అంక్షాలు అమలులో ఉంటుందన్నారు.శాంతి నగర్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## సంగారెడ్డి లో కార్మికుల కోసం

## అందుబాటులోకి రానున్న ఈఎస్ఐ డిస్పెన్సరీ




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరు చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామిబై పాస్ రోడ్ లో ఎంపీడీఓ ఆఫీస్ పక్కన ఉన్న ఆర్ అండ్ బి క్వార్టర్స్ లో డిస్పెన్సరీ ఏర్పాటుకు నిర్ణయం8 లక్షల రూపాయలు స్వంత నిధులతో ఆర్ అండ్ బి క్వార్టర్స్ కు మరమ్మతులు చేయిస్తున్న జగ్గారెడ్డి ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయబోయే భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి 10 బెడ్స్, 20 మంది సిబ్బంది తో ఈఎస్ఐ మరి కొద్ది రోజుల్లో ప్రారంభం సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల కార్మికులకు ఈఎస్ఐ డిస్పెన్సరీ మరి కొద్ది రోజుల్లో అందుబాటులోకి రానుంది. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకట స్వామి సంగారెడ్డి పట్టణానికి ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరు చేశారు. డిస్పెన్సరీ ఏర్పాటుకు కావాల్సిన భవనం కోసం జగ్గారెడ్డి, నిర్మల గత కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బై పాస్ రోడ్ లో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న వినియోగం లో లేని ఆర్ అండ్ బి క్వార్టర్ ను కేటాయించారు. డిస్పెన్సరీ ఏర్పాటుకు అవసరమైన మరమ్మత్తుల కోసం జగ్గారెడ్డి 8 లక్షల రూపాయల తన స్వంత నిధుల ను అందించారు. ప్రస్తుతం మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. బెడ్స్ ఏర్పాటు కు, అవసరమైన ల్యాబ్, మెడిసిన్స్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పక్కా భవనం ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం లోనే డిస్పెన్సరీ ఏర్పాటు అవుతుండటం సంతోషకరం అని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల పరిశ్రమ ల్లో పనిచేస్తున్న వేలాది కార్మికుల కు ఈ డిస్పెన్సరీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మరమ్మత్తు పనులు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి , మంత్రులు వివేక్ వెంకట స్వామి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభం చేస్తామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహణ

**: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి - పాలేరు నియోజకవర్గంలో క్లస్టర్ విధానంలో ప్రజా దర్బార్‌లు- బచ్చోడు గ్రామ ప్రజా దర్బార్‌లో పాల్గోన్న మంత్రి పొంగులేటి**



ఖమ్మం, తిరుమలాయ పాలెం, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత 2.4 సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లే లక్ష్యంతో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌లో 12 గ్రామాల చొప్పున ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.



ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అమలు చేస్తున్నామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. రెండవ దశ త్వరలో ప్రారంభించనున్నా మని, మూడవ, నాల్గవ దశల్లో కూడా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని ఆయన చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రత్యేకంగా ప్రతి గ్రామం నుంచి ఉన్న సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. బచ్చోడు ప్రజాదర్బార్ లో సుమారు 900 దరఖాస్తులు నమోదు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో ఈ కార్యక్రమంపై ఉన్న ఆశలు, నమ్మకానికి తగినట్లుగా అధికారులు పనిచేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా అన్ని సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## భారతి నగర్ లో ఘనంగా హిందూ సమ్మేళనం



రామచంద్రపురం నేటి శుభోదయ ..:హిందూ బంధువుల ఐక్యతతో ఎల్ఐజి భారతి నగర్ వేదికగా హిందూ సమ్మేళనం శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఎల్ఐజి కాలనీ భారతి నగర్ నిర్వహించడం జరిగింది , సత్య ప్రభుజీ ముఖ్యఅతిథిగా, ఆర్ఎస్ఎస్ రవి మరియు పలువురు వక్తలు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను విచ్చేసిన హిందూ బంధువులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భారతి నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, సునంద, రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, తదితర బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. నిర్వాహకులను, కార్యక్రమంలో పాల్గొని తమ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులను, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలను అభినందించారు, ఇటువంటి హిందూ సమ్మేళనాలు రాబోయే కాలంలో మరెన్నో జరగాలని కోరుకున్నారు.

## దేవాలయాల్లో కెమెరాలు అమర్చుకోండి

**– దొంగతనాలను అరి కట్టండి**

**– పోలీస్ శాఖ సూచనలు పాటించండి**

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు దేవాలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకొని దొంగతనాలను అరికట్టాలని దేవాలయాల కమిటీలను చింతూరు సిఐ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల దేవాలయాల్లో దేవుళ్ళ నగలు దోచుకోవటం, కానుకల డిబ్బిలను పగలగొట్టి దోచుకు వెళ్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ జిల్లా ఎస్పీ అమిత్ క బర్దర్, ఎస్పి హేమంత్ ఆదేశాల మేరకు చింతూరు పోలీస్ సర్కిల్లో ఉన్న దేవాలయాల్లో దేవుళ్ళ విగ్రహాలపై ఉన్న నగలను దేవస్థానాల కమిటీలు తీసివేసి భద్రపరచు కోవాలని, అలాగే హుండీలోని డబ్బును ఎప్పటికప్పుడు లెక్కించుకోని బ్యాంకుల్లో జమ చేసుకోవాలని చింతూరు సిఐ తెలిపారు. దేవాలయాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత, ఆపరిచిత వ్యక్తులు ఎవరైనా తిరుగుతుంటే వెంటనే తమకు తెలియ జేయాలని కోరారు. దేవాలయ కమిటీ వారు చొరవ తీసుకొని దొంగతనాలను అరికట్టడానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

### మల్కాన్ గిరి జిల్లాలో(ఒడిశా )రు.100 కోట్ల

## విలువగల లిక్విడ్ గంజాయి స్వాధీనం



ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా చిత్రకొండ డి.ఎస్.పి ప్రదోష్ నాయకత్వంలో ప్రత్యేక బృందం ఎస్సార్ చెక్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్తో నకిలీ నెంబర్స్ ఉన్న ఒక జీపును స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులు పరారయ్యారు.ఆ జీపులో లిక్విడ్ గంజాయి తయారుచేసే మొబైల్ యూనిట్ ను కనుగొన్నారు. కొన్ని రోజులుగా మల్కనగిరి జిల్లాలో లిక్విడ్ గంజాయి తయారవుతుందని తెలుసుకున్న పోలీసులు పథకం ప్రకారం గోప్యంగా ఉంచి వాహనాలు తనిఖీ చేసి ఆదివారం ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆపరేషన్ లో సుమారు రు.100 కోట్ల విలువ గల 800 లీటర్ల లిక్విడ్ గంజాయి, 50 కిలోల ఎండు గంజాయి, వివిధ కెమికల్స్ పట్టుకున్నారు. గత కొద్ది కాలంగా మొబైల్ వాహనాల ద్వారా లిక్విడ్ గంజాయి తయారవుతుందని తెలుసుకున్న పోలీసులు గట్టినిఘా ఏర్పాటు చేసుకొని పథకం ప్రకారం పట్టుకున్నారు. మల్కనగిరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడంతోపాటు, ఈ వ్యవహారంలో ఉన్న ఇతరులను గుర్తించడం, రాష్ట్ర సంబంధాలను వెలికి తీయడం కోసం దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు చిత్రకొండ ఏరియాలో పెద్ద ఎత్తున లిక్విడ్ గంజాయి తయారీ చేయాలనే స్మగ్లర్లు భావిస్తున్నప్పటికీ పోలీస్ లు నిరంతర నిఘా కారణంగా ప్రయత్నం విఫలమైనట్లు తెలిసింది.

## తునికాకు టెండర్లను వెంటనే వేయాలి

**: డివిజన్ సి పి ఐ కార్య దర్శి గుజ్జా మోహన్ రావు**

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు డివిజన్లో గిరిజనులకు రెండవ పంట అయిన తునికాకు టెండర్లను వెంటనే వేయాలని సి పి ఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తర్వాత అయినా టెండర్లు వేస్తారని ఇప్పటికే స్వయంగా గిరిజనులు ఎవరికి వారే వారి పొలాల్లో ప్రూనింగ్ పనులు చేసుకున్నారు. ఆకు ముదిరిపోయి ప్రభుత్వం కొనక పోతే, తము గిరిజనులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తునికాకు టెండర్లు తెరవాలని కోరారు. అలాగే సమైక్యాంధ్ర ఉన్నప్పుడు 2015 వరకు తునికాకు బోనస్ ప్రభుత్వం ఇచ్చేదని, విభజన తర్వాత ఇప్పటివరకు గిరిజనులకు కోట్లాది రూపాయలు బోనస్ ఇవ్వాల్సి ఉండగా మొండిచేయి చూపించిందని, వెంటనే స్పందించి తునికాకు బోనస్ కూడా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్,సి పి ఐ చింతూరు మండల కార్యదర్శి తుర్రం మురళి, సీనియర్ నాయకులు వెట్టి. భద్రయ్య, సోడి కన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలేవి ఉపాధి ఎక్కడ పాలకుల మెడలు వంచుతాం

**– ఏఐవైఎఫ్ 67 వ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా ఇన్చార్జ్ కొండపర్తి గోవిందరావు**

**– మత్తు పదార్థాలపై నానబాల రామకృష్ణ హెచ్చరిక**



ఖమ్మం, నేటి శుభోదయ ::: “ఉద్యోగాలేవి ఉపాధి ఎక్కడ పాలకులారా సమాధానం చెప్పండి. లేదంటే మీ మెడలు వంచైనా యువత హక్కులను సాధించుకుంటాం” అని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) జిల్లా ఇన్చార్జ్ కొండపర్తి గోవిందరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం నగరంలోని నలమల్ల గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్ 67 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘం పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు 1959 మే 3 న ఢిల్లీలో స్థాపించబడిన ఏఐవైఎఫ్ నాటి నుండి నేటి వరకు యువత పక్షాన నిలబడి 18 సంవత్సరాల నిండిన యువతి,యువకులకు ఓటు హక్కు సాధించిన ఘనత ఏఐవైఎఫ్ దే అని , పోరాడుతోందని గుర్తు చేశారు. నేడు దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, చదువుకున్న యువతకు ఉపాధి చూపడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని మండిపడ్డారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న పాలకులకు రాబోయే రోజుల్లో యువత తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. “అందరికీ పని – అందరికీ విద్య” అనే లక్ష్యం నెరవేరే వరకు ఏఐవైఎఫ్ విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు.మత్తు మహమ్మారి పై నానబాల రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి లేక నిరాశలో ఉన్న యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా పంజా విసురుతోందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం విఫలమయ్యాయని విమర్శించారు. యువత మత్తు కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సామాజిక చైతన్యంతో పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.– ఘనంగా వేడుకలు ఈ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా కమిటీ ప్రతినిధులు, వివిధ మండలాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ వర్ధిల్లాలి, నిరుద్యోగ నిర్మూలన సాధ్యం కావాలి” అంటూ చేసిన నినాదాలతో నలమల్ల గిరిప్రసాద్ భవనం మారుమోగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లు మామిండ్ల శ్రీ నాథ్ రెడ్డి, చింతల రమేష్, మల్లెబోయిన ఉపేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్దోజ్ శ్రావణ్, జిల్లా ఉపాధ్యక్షులు గణపరపు ఉపేందర్, మామిదాల కిరణ్, దొంతగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**–చౌదర్పల్లి లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం –హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. –మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్. –టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**












నేటిశుభోదయ:తలకొండపల్లి తలకొండపల్లి మండలం,చౌదర్పల్లి గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది.గణపతి హోమం,పుష్పార్చన,ధ్వజస్తంభం ప్రస్తాపన,మొదలగు దైవ కార్యక్రమాలు మూడు రోజులపాటు జరిగిన వివిధ పూజా కార్యక్రమాలను తిలకించిన భక్తులు ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో తిలకించారు. వేద పండితులు గూడ యాదగిరి నరసింహ శాస్త్రి,గూడా శ్రీనివాసమూర్తి వారి బృందం మంత్రోచ్ఛరణల మధ్య భక్తి పరవశంతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించారు.దైవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్,ఐకృత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి దర్శనం చేసుకొని,తీర్థ స్వీకరించడం జరిగింది,అనంతరం దేవాలయం ప్రాంగణంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..ఆధ్యాత్మికమై,పవిత్రమైన ఇంత గొప్ప కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ పాడి పంటలతో,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షంలోనూ ‘భరోసా’ – తడిసినా వీడని జనం, గదిలో

# కూర్చుని మంత్రి పొంగులేటి వినతుల స్వీకరణ

**– బచ్చోడు ‘ప్రజా దర్బార్’కు అపూర్వ స్పందన**

**– అధికారులే ప్రజల వద్దకు రావాలి, అదే ఈ ప్రభుత్వం లక్ష్యం– అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు : మంత్రి పొంగులేటి**



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: వాన ధారగా కురుస్తోంది, బయట ఉంటే తడిసి ముద్దవ్వక తప్పని పరిస్థితి. కానీ, తమ గోడు వినే ‘పెద్దన్న’ వచ్చాడని తెలిసి ఆ వానను కూడా ప్రజలు లెక్కచేయలేదు. ప్రజల కష్టాలు తీర్చేందుకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం వర్షానికి వెరవలేదు. సభా ప్రాంగణం తడిసినా, స్కూలు గదిని వేదికగా చేసుకుని బాధితుల కన్నీళ్లు తుడిచారు. పాలేరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం జరిగిన ‘ప్రజా దర్బార్’లో కనిపించిన దృశ్యమిది!

**- చినుకు పడినా, చిక్కులు విన్నవించిన జనం**

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు క్లస్టర్ పరిధిలోని 12 గ్రామ పంచాయతీల ప్రజల కోసం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. సభ సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం కురిసింది. జనం చెల్లాచెదురవుతున్న సమయంలో మంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే పాఠశాలలోని ఒక తరగతి గదిలోకి వెళ్లి, అక్కడే బెంచీలపై కూర్చుని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వర్షంలో తడుస్తూ వచ్చిన బాధితులకు “నేను ఉన్నాను. మీ సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం” అని అభయమిచ్చారు.

**- చెప్పులు అరిగేలా తిరిగే రోజులు పోయాయి**

అంతకుముందు సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ “ప్రజలు తమ సమస్యల కోసం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే పాత పద్ధతులకు స్వస్తి పలకాలి. ప్రభుత్వమే నేరుగా మీ గడప వద్దకు వచ్చి సేవలు అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష. అందుకే ఈ క్లస్టర్ స్థాయి ప్రజా దర్బార్లను నిర్వహిస్తున్నాం” అని పేర్కొన్నారు.




## శ్రీ వారహిమాత విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ కు ధన్యవాదాలు**

**–ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి.**



గజ్వేల్, 03 మే 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రకృతి వెంచర్ లో శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి, కాలభైరవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుకునూరుపల్లి గ్రామంలో శ్రీ వారాహి అమ్మవారి అమ్మ దేవాలయం స్థాపించినందుకు ముందుగా



శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ కు ధన్యవాదాలని, శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, మా ప్రాంతంలో శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం ఉండడం మా ప్రాంత ప్రజల పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కుకునూరుపల్లి మండల ప్రజలే కాకుండా సిద్దిపేట జిల్లా ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, కుకునూర్ పల్లి గ్రామ సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, ట్రస్ట్ సభ్యులు రామప్ప, ఆంజనేయులు, వేద పండితులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు శుభవార్త ఏన్కూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ -.1

**ఈనెల ఐదు నుంచి క్రికెట్ టోర్నమెంట్.**




ఏన్కూరు, నేటి శుభోదయ::ఈనెల 5 నుంచి 9 మండలాల క్రికెట్ పోటీలను ఏన్కూర్ క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ని క్రీడా ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నాయ ని నిర్వహకులు తెలిపారు. విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. మొదటి బహుమతి 30 వేల రూపాయలు ట్రోఫీ, ద్వితీయ బహుమతి 25 వేల రూపాయలు ట్రోఫీ , తృతీయ బహుమతి 20 వేల రూపాయలు ట్రోఫీ, నాలుగో బహుమతి పదివేల రూపాయల ట్రోఫీ, గదును అందజేస్తామని తెలిపారు. ఎంట్రీ ఫీజు ?1000 ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు .క్రికెట్ క్రీడాకారులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు అవినాష్ 6305361706,ఎస్ కే నజీర్ 9063991501, సయ్యద్ ఖాసీం: 9666783001. ల ను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు..

## రంగారెడ్డి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలపై నిర్లక్ష్యం


**హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్**




కేశంపేట, నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లాలో ప్రైవేటు పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఉందా లేదా పాఠశాల యాజమాన్యాలతో ఒప్పందాలు ఉన్నాయా అనే అనుమానాలను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్ వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ మండలాల్లో నడుస్తున్న అనేక ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నప్పటికీ, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.దాదాపు గత 20 సంవత్సరాలుగా సరైన అనుమతులు లేకుండానే లేదా తప్పుడు అనుమతి పత్రాలతో పాఠశాలలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, వారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాజమాన్యాలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేటు పాఠశాలల తనిఖీల విషయంలో విద్యాశాఖ అధికారులు జాప్యం చూపుతున్నారని కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21–ఎ ప్రకారం విద్య ప్రతి పిల్లవాడి ప్రాథమిక హక్కు అని, 2002లో వచ్చిన 86వ సవరణ ద్వారా దీనికి చట్టబద్ధత కల్పించబడిందని గుర్తుచేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు మరియు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఈ నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు.

### అటవీ శాఖ అండతో

## అక్రమ కలప రవాణా- కుల్కచర్లలో ప్రజల ఆగ్రహం





వికారాబాద్ మే 03 నేటి శుభోదయ :పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండలంలో అక్రమ కలప వ్యాపారం నిర్బంధం లేకుండా సాగుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ సంపదను రక్షించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసుల అండదండలతోనే కలప మాఫియా దూసుకుపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, అడవుల్లో చెట్లను నరికి లారీల్లో కలపను తరలిస్తున్న ఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ, సంబంధిత శాఖలు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చినా అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి వెళ్లి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ముడుపులు తీసుకుని లారీలను వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల ముందు నుంచే లారీలు వెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, శుభకార్యాల కోసం పందిరి కొమ్మలు నరికినా జరిమానాలు విధించే అధికారులు, లారీల్లో పెద్దఎత్తున కలప తరలింపును మాత్రం ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నెలవారీ మామూల్ల మత్తులో అధికారులు బాధ్యతలు మరిచిపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అటవీ సంపద అక్రమంగా కొల్లగొట్టబడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకుని కలప అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గాలి వాన బీభత్సం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం , పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల అనేక మండలాల్లో, గ్రామాల్లో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులకు, భారీ వర్షానికి రోడ్లపై చెట్లు నేలకూలాయి. విరిగిపడిన చెట్ల కొమ్మలు రహదారులను మూసివేశాయి. రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తూ జనజీవనాన్ని స్తంభింపజేసింది. ఈ సంఘటనలు స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించాయి. ఇది ఇలా ఉండగా అనేక చోట్ల ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, వరి ధాన్యం తడిసి ముద్ద అయిపోతుందో అనే భయంతో రైతులు ఆందోళనకు గురి అయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న ను కొనుగోలు చేయకుండా పదిహేను రోజుల నుంచి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కనీసం తూకం విషయంలో మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు చేతి వాటం ప్రదర్శించిన సంఘటనలు లేక పోలేదు. మరోవైపు స్వయానా మంత్రులు ఉన్న ప్రాంతంలో సైతం అధికారుల తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు సమీపంలో రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది, మంత్రులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే మొక్కజొన్న,వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదు అని రైతులు హెచ్చరించారు.

## రాయపోల్ గ్రామంలో
## విషాదం గుండెపోటుతో వడ్లకుప్పపై కుప్ప కూలిన రైతు

**రైతు గౌరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 3:ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో విషాదసంఘటనచోటుచేసుకుందిగుండెపోటుతో వడ్ల కుప్పపై కుప్పకూలిన రైతురాయపోల్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద విషాదంనాలుగు రోజు లుగాఎర్రటి ఎండలో వడ్లు ఆరబోస్తున్న రైతు దంపతులు వర్షం వస్తుందేమోనని కప్పనూరుస్తూ మృత్యువాత పడ్డ మంగలి గౌరయ్య మాయిశ్చర్ పేరిట రైతులను కొనుగోలు కేంద్రాలముందు పడి గాపులుగాయిస్తున్న ప్రభుత్వంవడదెబ్బగుండె పోటుతో పిట్టల్లారాలి పోతున్న అన్నదాతలు మరణించిన రైతు గౌరయ్యకు భార్య వెంకటమ్మ ఇద్దరు కొడుకులు ధాన్యం కొనుగోలు కేంద్రంవద్ద మృతిచెందిన రైతు గౌరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా బిఅర్ ఎస్ పార్టీ అధ్య క్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ వారహిమాత విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ కు ధన్యవాదాలు**

**: ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి.**



గజ్వేల్, 03 మే 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రకృతి వెంచర్ లో శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి, కాలభైరవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుకునూరుపల్లి గ్రామంలో శ్రీ వారాహి అమ్మవారి



అమ్మ దేవాలయం స్థాపించినందుకు ముందుగా శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ కు ధన్యవాదాలని, శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, మా ప్రాంతంలో శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం ఉండడం మా ప్రాంత ప్రజల పూర్వజన్మ సుకృతం అని ఉన్నారు. కుకునూరుపల్లి మండల ప్రజలే కాకుండా సిద్దిపేట జిల్లా ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, కుకునూర్ పల్లి గ్రామ సర్పంచ్ కనకవ్వ ఐలయ్య , సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, ట్రస్ట్ సభ్యులు రామప్ప, ఆంజనేయులు, వేద పండితులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి అమ్మవారి దివ్య ఆశీస్సులతో అందరూ బాగుండాలి

**-ఏఎంసి చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి**

**-వైభవంగా శ్రీ వారహి అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు**



గజ్వేల్, 03 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రకృతి వెంచర్ లో శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి, కాలభైరవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కొండపాక ఏఎంసి చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రణవి ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన శ్రీ వారాహి అమ్మవారి అమ్మ దేవాలయాన్ని కుకునూరుపల్లి గ్రామంలో స్థాపించినందుకు ముందుగా శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ కు ధన్యవాదాలని, శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం కుకునూరుపల్లి గ్రామంలో వెలవడం గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని, శ్రీ వారాహి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, ట్రస్ట్ సభ్యులు రామప్ప, ఆంజనేయులు, వేద పండితులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ఇలాకాలో
# ధాన్యం కోనుగోలు లో అడుగు అడుగున జాప్యంమే



ఖమ్మం, నేటి శుభోదయ ::ఒక పక్క గాలి దుమారం, మరోవైపు వాతావరణం లో నెలకొన్న మార్పులతో రైతన్నల గుండె గుబులే మంటూ బావురు మంటూ భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే... తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజక వర్గంలోని పరిస్థితిని పరిశీలిస్తే ప్రతి రైతుది ఆవేదన అంతా ఇంతా కాదు మరి. ఈ ఏడాది మొక్కజొన్న పండించిన రైతు పరిస్థితి అత్యంత బాధాకరమైన విషయం గా మారుతోంది. అకాల వర్షంతో మొక్కలు, ధాన్యం ఎక్కడ తడిసి ముద్ద అయిపోతుందో అర్థం కాని పరిస్థితి. మొక్కజొన్నలను కొనుగోలు చేయాలి అని రోజుల తరబడి రైతులు వేచి చూసి కండ్లు కాయలు కాచే విధంగా ఉందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఆదివారం సాయంత్రం వచ్చిన గాలి దుమారం తో రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఖమ్మం, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు గా బాధ్యతలు స్వీకరించిన ఇరువురు సైతం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో రైతుల బాధలు వర్ణనాతీతం అని చెప్పక తప్పదు. ఆదివారం అకాల వర్షం కురిస్తున్న తమ ధ్యానం , మొక్కలు తడిసి ముద్ద అయిపోతుందో అనే భయంతో గుండె ఆగినంత పనైంది అని రైతులు లబోదిబోమంటున్నారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం, మొక్క జొన్నలను ప్రభుత్వం మద్దతు ధరకు తక్షణమే కొనుగోలు చేయాలని రోజుల తరబడి రైతులు వేచి చూడాల్సిందే అంటున్నారు అధికారులు. ఖమ్మం జిల్లాలో వచ్చిన గాలి దుమారం కారణంగా మార్కెట్ యార్డులో అమ్మకానికి రైతులు తెచ్చిన ధాన్యం మొక్కజొన్నలు పూర్తిగా ఎక్కడ తడిసిపోతాయనే ఆందోళన వ్యక్తం చేశారు రైతులు. వెంటనే మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉండగా కొనుగోలు చేయకుండా మీనమేషాలు లెక్కేస్తుందని ఆరోపించారు. ఈ కారణంగా రైతులు తమ తమ దిగుబడులను ప్రైవేటు వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొందరు రైతులు మార్కెట్ యార్డులో తమ దిగుబడులను పెట్టి పడిగాపులు కాస్తుంటే అకాల వర్షానికి ధాన్యం మొక్కజొన్నలు పూర్తిగా తడిసిపోతాయాయనే ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ ధాన్యం, మొక్కజొన్న దిగుబడులను మార్కెట్ యార్డుకు అమ్ముకునేందుకు తెచ్చినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదని పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా మొక్కజొన్నలకు పూర్తిగా తడిసిపోతాయాయని అవి తడవకుండా అవసరమైన చర్యలను మార్కెట్ యార్డ్ సిబ్బంది చేయకపోవటమే కారణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని మొక్కజొన్నలను సైతం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పేరుకే ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతుల ఇబ్బందులను తొలిగించే పరిస్థితి లేదు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి.



ఇప్పటికైనా సంబంధిత ముగ్గరు మంత్రులు, అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించడం వైపు అడుగులు వేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పని చేసే మార్కెట్ అధికారుల తీరు ముచ్చట వేస్తోంది. స్వయానా జిల్లా కలెక్టర్ ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కనీసం మార్కెట్ అధికారుల్లో ఎలాంటి మార్పు రాకపోవటం శోచనీయం. అటు మంత్రి పొంగులేటి, ఇటు జిల్లా కలెక్టర్ అన్న వారికి చీమ కుట్టినట్లు గా కూడా లేదు అని చెప్పక తప్పదు. ఇక్కడ పని చేసే అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## శ్రమ శక్తిఅవార్డు గ్రహీతకు ఘన సన్మానం



పెద్దపల్లి:ముత్తారం:నేటి శుభోదయ-03: పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామానికి చెందిన జక్కుల రాజేశం కు మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు రావడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రంపల్లి వాస్తవ్యులు,సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో రాజేశం కు ఘనంగా సన్మానం చేశారు. రాజేందర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసిన రాజేశం కు శ్రమశక్తి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆకుల స్వామి వివేక్ పటేల్,కొండిసతీష్,రమేష్,మల్లేష్ సంజీవ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిగూడలో పండుగలా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభించిన

**గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య**



కేశంపేట,నేటి శుభోదయ: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణి చేతుల మీదుగా లబ్ధిదారులు బోనకుర్తి నిర్మల, సూరమోని అరుణకుమారి నిర్మించుకున్న కొత్త ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా చీరసార పెట్టి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించడం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా సర్పంచ్ శశిరేఖ యాదయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల వరకు చేరుతున్నాయని, ప్రతి లబ్ధిదారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా నిర్మించుకున్న ఇళ్లలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు సురేష్, శివానంద్, బాలకృష్ణ, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల నర్సింలు, శివయ్య, నారాయణ, సత్యం గౌడ్, పర్వతాలు, రవి, సుదర్శన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపులంతా ఐక్యతను ప్రదర్శించాలి

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర, ఎం ఎల్ ఏ దానం పిలుపు**




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యాధికారంలో సముచిత వాటా, న్యాయంమైన హక్కుల సాధనకు మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితర ప్రముఖులు మున్నూరుకాపులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాలలో మున్నూరుకాపు టవర్స్ (ఆత్మగౌరవ భవనం) నిర్మాణానికి ఆదివారం ఉదయం భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే నాగేందర్,లు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో మున్నూరుకాపులం గణనీయమైన సంఖ్యలో ఉన్నామని చెప్పారు. తెలంగాణలో పట్వారీలుగా, పోలీస్ పటేల్స్,మాలి పటేల్స్ గా సమాజానికి విశేష సేవలందించామని వివరించారు. ఇప్పుడు భూమి పూజ చేసుకున్న స్థలంలో మన ఆత్మగౌరవం మరింత పెంపొందేలా టవర్స్ గొప్పగా నిర్మించుకుందామని,ఇందుకుగాను భూరీ విరాళాలు అందజేయాల్సిందిగా దేశ, విదేశాలలో ఉన్న మున్నూరుకాపు,కాపు,బలిజ, తూర్పు కాపు,ఒంటరి కుల బంధువులు,శ్రేయోభిలాషులందరికి రవిచంద్ర, నాగేందర్ లు విజ్ఞప్తి చేశారు. రాజ్యాధికారంలో సముచిత వాటా దక్కించుకునేందుకు, న్యాయమైన హక్కుల సాధనకు మనమంతా ఏకతాటిపై ముందుకు సాగుదామని ఎంపీ వద్ది రాజు, ఎమ్మెల్యే దానం పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ కోకాపేటలో
## మున్నూరు కాపు భవన నిర్మాణానికి భూమి పూజ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన (మున్నూరు కాపు టవర్స్) నిర్మాణానికి ఆదివారం భూమి పూజ ఘనంగా జరిగింది. బీసీ కులాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు గాను హైదరాబాద్ శివార్లలోని కోకాపేటలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. మున్నూరుకాపు భవన నిర్మాణానికి కేటాయించిన 5 ఎకరాలలో జరిగిన భూమి పూజ కార్యక్రమానికి సంఘం గౌరవాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితర ప్రముఖులు హాజరై కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్నూరుకాపు టవర్స్ నిర్మాణం కోసం పలువురు ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీ విరాళాలు ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల



కమలాకర్,సంఘం ప్రముఖులు గాలి అనిల్ కమార్,తూడి ప్రవీణ్ లు కోటి రూపాయల చొప్పున ప్రకటించారు. ప్రముఖ బిల్డర్ పోతురెడ్డి రమేష్ బాబు,ఆయన కుమారుడు సందీప్ లు 10 లక్షల రూపాయలు నగదు అందజేయగా ఆయన్ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించారు. అలాగే,రూ.5 లక్షల చొప్పున ప్రకటించిన సంఘం ప్రముఖులు సల్లా కృష్ణ,ఆకుల సత్యనారాయణ, మిరియాల రాఘవరావులను ఎంపీ వద్దిరాజు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ శుభ కార్యంలో చురుకైన పాత్ర పోషించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రమేష్ హజారీ,రౌతు కనకయ్య,సత్తు మల్లేష్,మంగళారపు లక్ష్మణ్,విష్ణువర్ధన్,పెద్ది పెంటయ్య,కంచి సత్యనారాయణ, గోపాల్ గణేష్,బండి పద్మక్క,పీఎల్ఎన్ పటేల్,లవంగాల అనిల్,ఊసా రఘు,భేతి శ్రీధర్ తదితర ప్రముఖులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపు,కాపుల ఐక్యత వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ పటేల్స్ జిందాబాద్"అనే నినాదాలు మిన్నంటాయి.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- బత్తినేని ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయం**

**68వ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతం**



బోనకల్, నేటి శుభోదయ :: దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎండలతో అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి, సిపిఐ సీనియర్ నాయకులు తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపి, షుగర్ 68వ ప్రత్యేక క్యాంపు తూము ప్రకాశరావు భవన్లో ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, చిన్నారులు ప్రత్యేక అప్రమత్తత పాటించాలన్నారు. వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటి ఆరగ్యో సమస్యల నుండి రక్షణ పొందేందుకు తలకు టోపీ, గొడుగుతో పాటు కళ్లద్దాలు ధరించాలని సూచించారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు టీ, కాఫీ, ఆల్కహాల్ దూరంగా ఉండాలని, తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు ఎండలో ఉంటే శరీరాన్ని చల్లబరచడానికి గుండెపై ఒత్తిడి పడుతుందని, కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని పండ్లను తీసుకోవాలని, వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులను వాడాలని పేర్కొన్నారు. షుగర్, బిపి ఉన్నవారు పట్టణ ప్రాంతానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలంటే మందులతో సహా వేలల్లో ఖర్చు అవుతున్నాయని అన్నారు. ప్రత్యేక క్యాంపు వచ్చే వారికి ఖర్చుతో పాటు సమయం కూడా కలిసి వస్తుందని పేర్కొన్నారు. ఈ క్యాంపులో 100 మంది వైద్యులు పవన్ కుమార్ వైద్యసేవలు అందించగా, క్యాంపు నిర్వాహకులు క్యాంపు నిర్వహించారు. ఐదేళ్లుగా నిర్విరామంగా క్యాంపులను నిర్వహిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్, సిపిఐ మండల సమితి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, కొంగర కృష్ణయ్య, కొంగర భాస్కరరావు, సిపిఎం నాయకులు షేక్ నజీరు, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు యంగల గిరి, గొల్లపల్లి కృష్ణారావు, ఉజ్వల్ చరణ్, టి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## తెలంగాణలో న్యూట్రిషన్ నెక్స్ట్ తయారీ ప్లాంటు




హైదరాబాద్: పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులకు సంబంధించి తెలంగాణలోని వర్గల్‌లో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని 2027 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రారంభించనున్నట్లు న్యూట్రిషన్ నెక్స్ట్ సహ వ్యవస్థాపకులు వెంకట ధర్మేంద్ర బొప్పన తెలిపారు. కొత్తగా పిల్లుల కోసం పేరెంట్ పేరిట, శునకాల కోసం బోనస్ పేరిట ట్రీట్స్ ఆహారోత్పత్తులను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ఈ విషయం తెలిపారు. అంతర్జాతీయ పోషకాహార ప్రమాణాలకి అనుగుణంగా వీటిని తయారు చేస్తున్నట్లు చెప్పారు. 2027 నాటికి పెంపుడు జంతువుల సంరక్షణ ఉత్పత్తుల మార్కెట్ వార్షికంగా 5.2 శాతం వృద్ధి రేటుతో 8.6 బిలియన్ డాలర్ల స్థాయికి వృద్ధి చెందనుందని వ్యవస్థాపకుడు, సీఈవో సి. ప్రహర్ష తెలిపారు. తెలిపారు. ఇందులో ఆహారం, ట్రీట్స్ విభాగం గణనీయంగా వృద్ధి చెందుతోందని, 2.52 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందనే అంచనాలు ఉన్నాయని వివరించారు. కార్యకలాపాలు ప్రారంభించిన తొలి ఏడాదిలోనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పుణె, ముంబై తదితర ఐదు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లోను విస్తరించినట్లు చెప్పారు.

## ట్రంప్, నెతన్యాహులను వెంటాడుతున్న హిట్లర్ భూతం



కొచ్చి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హిట్లర్ భూతం వెంటాడుతోందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబీ విమర్శించారు. ట్రంప్, కింకరస్ల చర్యలు ప్రపంచాన్ని తమ కాళ్ల కిందకు తెచ్చుకోవడానికి ప్రయత్నించడం లాంటివని ఆయన అన్నారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్ ఈ సామ్రాజ్యవాద విధానాలకు సేవకులని ఆయన పేర్కొన్నారు. వారి విధానాలను బట్టబయలు చేయాలని కూడా బేబీ తెలిపారు. 'అమెరికన్ యుద్ధోన్మాదం -- మారుతున్న ప్రపంచం' అనే అంశంపై ఎర్నాకులం ఈఎంఎస్ స్టడీ అండ్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన ఒక సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు అన్ని అంతర్జాతీయ చట్టాలను బేషరతుగా ఉల్లంఘిస్తూ దాడులు చేస్తున్నాయని మండిపడ్డారు. దీనిపై భారతదేశం నుండి ఎలాంటి స్పందన లేదని, చేయాల్సింది చేయలేదని పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడి జరిగినప్పుడు మౌనం వహించిందని తెలిపారు. ఈ దాడులు ఒక స్పష్టమైన లక్ష్యంతో జరిగాయని, సైనిక, రాజకీయ ఆధిపత్యాన్ని స్థాపించడం, అలాగే సహజ వనరులను దోచుకోవడం వంటివి వాటి లక్ష్యాలలో ఉన్నాయన్నారు. మానవాళిని దోపిడీ పట్టులో ఉంచే ప్రయత్నంలో భాగంగానే ఇవి జరుగుతున్నాయని ఎం.ఎ. బేబీ అన్నారు. ఈ కార్యక్రమానికి ఈఎంఎస్ స్టడీ అండ్ రీసెర్చ్ సెంటర్ చైర్మన్ ఎస్. సతీష్ అధ్యక్షత వహించారు. డాక్టర్ ధర్మరాజ్ అటాట్ రచించిన పుస్తకంతో పాటు స్టడీ అండ్ రీసెర్చ్ సెంటర్ రూపొందించిన మరో పుస్తకాన్ని ఎం.ఎ. బేబీ విడుదల చేశారు. కార్యక్రమంలో సిఎం దినేష్మణి, కెవి థామస్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



మియాపూర్ నేటి శుభోదయ: మియాపూర్ డివిజన్ లేక్ వ్యూ ఎన్‌క్లేవ్ కాలనీ వాస్తవ్యులు సుధీర్ కోకిలాంబ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువ, పూల మొక్కతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పెద్దలు హనుమయ్య చౌదరి , ప్రేంచంద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,వరుణ్ ,వీరేంద్ర, బాలు తదితరులు పాల్గొని నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

## సమతనగర్ పార్క్ లో వీధిదీపాలను ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ పార్క్ లో రూ.2 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సమతనగర్ కాలనీ పార్క్ లో రూ.2 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు ,పార్క్ లో రాత్రి వేళ నడక కు వచ్చేవారికి చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని గాంధీ తెలియచేశారు. సమతనగర్ కాలనీ పార్క్ కు కొత్త శోభ వచ్చినది అని ,విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. .అదేవిధంగా రాత్రి సమయంలో వాకింగ్ కు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని, వాకింగ్ కు వచ్చే వారి కోసం అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,పార్క్ లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని హైదర్ నగర్ డివిజన్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశేక్తుల కృషి చేస్తానని గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలా నిప్పుల కొలిమి

ప్రతియేటా ఇంచుమించు మే నెల మొదటి వారానికిగానీ ఉగ్రరూపం దాల్చని మార్తాండుడు ఈసారి ఫిబ్రవరి నెలాఖరునాటికే చెలరేగడం మొదలెట్టాడు. ముందే రావటం, దీర్ఘకాలం తిష్టవేయటం కొన్నాళ్లుగా కనబడుతున్నా ఈ స్థాయిలో ఎండలు మండిపోవటం ఇదే తొలిసారి. మన దేశంలో రుతువులు గతి తప్పి చాన్నాళ్లయింది. గతంలో పొద్దుటిపూట ఒక రకం, రాత్రికి మరో రకం వాతావరణం దర్శనమిచ్చేవి. ఎంత ఎండాకాలమైనా రాత్రికి ఎటునుంచో వచ్చి చల్లని గాలులు తాకేవి. సేదతీర్చేవి. ఇప్పుడు రాత్రింబగళ్లు తేడా లేదు. వేడిగాలుల వెనకే హఠాత్తుగా వాతావరణం మారి, జల్లులు మొదలై వడగళ్లు పడటం రివాజుగా మారింది. అటు తర్వాత కాసేపటికే ఉక్కబోత మొదలవుతోంది. ప్రకృతికి సంబంధించినంతవరకూ ఉత్తర దక్షిణాలన్న తేడా... మధ్య, పశ్చిమ భారత్‌లన్న వ్యత్యాసం లేదు. వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి ప్రస్తుతం 23 రాష్ట్రాలకు వడగాడ్పుల తాకిడి ఉంది. అందులో డజనుకుపైగా తీవ్ర వడగాడ్పులను చవిచూస్తున్నాయి. వందలాది నగరాలు భరించలేనంత ఉక్కబోతతో విలవిల్లాడుతున్నాయి. అయితే దక్షిణ ద్వీపకల్ప ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలూ ఇప్పటికైతే ఈ సమస్యకు దూరంగా ఉంటున్నాయి. కానీ పర్యావరణంలో వస్తున్న మార్పుల పర్యవసానంగా భవిష్యత్తులో ఇవి సైతం భానుడి ప్రతాపాన్ని చవిచూడకతప్పదని వాతావరణ శాస్త్రవేత్తలు జోస్యం చెబుతున్నారు. సాధారణ ఉష్ణోగ్రతలకన్నా కనీసం 5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువుంటే, అది వరసగా రెండ్రోజులు కొనసాగితే వడగాడ్పులు వీస్తున్నట్టు లెక్కేస్తారు. అది 7 డిగ్రీల సెల్సియస్‌కి మించి పెరిగితే తీవ్ర వడగాడ్పులుగా పరిగణిస్తారు. ఒక ప్రాంతం మైదానమా, కొండలతో ఉందా అనే అంశాన్ని కూడా ఈ విషయంలో పరిగణనలోకి తీసుకుంటారు. బొంబాయి ఐఐటీ ఇటీవల చేసిన అధ్యయనంలో గంగా--సింధు మైదానం (ఉత్తర భారతం)లో వేడిగాలులకు స్థానిక నేలలు, ఇతర వాతావరణ పరిస్థితులు కారణమని తేల్చింది. వెలుపలినుంచి వచ్చే వేడిగాలులే ఇందుకు దోహదపడుతున్నాయన్న అభిప్రాయాన్ని తోసిపుచ్చింది. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రత పెరగడంతో వేడిగాలులు భూ ఉపరితలానికి దగ్గరగా ఉండిపోతున్నాయి. నగరాల్లోని కాంక్రీట్ కట్టడాలు, తారురోడ్లు పగలంతా తీవ్ర ఉష్ణోగ్రతను స్వీకరించి, రాత్రికి సైతం సెగలు కక్కుతూనేవుంటున్నాయి. అందుకే ఇంతచేటు తీవ్రత! వరదలు, తుపానులు, భూకంపాల్లాగే వడగాడ్పులు కూడా ప్రకృతి వైపరీత్యమే.



కానీ ప్రభుత్వాలు ఒప్పుకోవు. వడగాడ్పులవల్ల ఏటా వందలాది మరణాలు సంభవిస్తున్నా, ఆ విధంగా లెక్కేయటానికి తగిన విధానం రూపొందలేదు. సాధారణంగా శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారన్‌హీట్ లేదా అంతకన్నా ఎక్కువకు చేరి, శరీరంలో చెమట పట్టడం ఆగిపోయి చర్మం పొడిబారి ఎర్రగా మారితే, స్పృహ కోల్పోవటం లేదా మతిస్థిమితం తప్పడం, మూర్ఛరావడం వంటివి కనబడితే వడగాడ్పు మరణమని చెబుతారు. వీటికితోడు బాధితుడున్న ప్రాంతంలో వడగాలుల హెచ్చరిక ఉందా, అతను మరణించటానికి ముందు ఎండలో పనిచేశాడా లేదా అనేవి కూడా చూస్తారు. ఆ తర్వాతే వడగాడ్పు మరణంగా నిర్ధారిస్తారు. గుండెజబ్బు వగైరాలున్నా, వృద్ధాప్యంలో ఉన్నా ఆ జాబితాలో లెక్కేయరు. ఈ విషయంలో ప్రభుత్వాల వైఖరి మారాలి. వేసవిలో మరణాల రేటు గత కొన్నేళ్లలో ఎలావుందో చూసే విధానాన్ని అంతర్జాతీయంగా అనుసరిస్తున్నప్పుడు మనం మాత్రం ఎందుకు ఆ కొలమానాన్ని తీసుకోవటం లేదు? పదహారో ఆర్థిక సంఘం నిరుడు ఇచ్చిన నివేదికలో వడగాడ్పుల్ని, పిడుగుపాటుల్ని కూడా ప్రకృతి విపత్తులుగా పరిగణించాలని కోరింది. చాలా రాష్ట్రాలు ఎన్నో ఏళ్లుగా ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నాయి. అలా లెక్కేస్తే అందుకు సంబంధించిన నిధుల్ని సహాయ కార్యక్రమాల కోసం వ్యయం చేయటానికి, బాధితులకు తక్షణ సాయం అందించటానికి వీలవుతుంది. వడగాడ్పులున్న ప్రాంతాల్లో భవన నిర్మాణం, సాగుపనుల సమయాలను మార్చటానికి, విద్యాసంస్థలు, కార్యాలయాల పనివేళల్ని సవరించటానికి వీలవుతుంది. అందుకే ప్రభుత్వాలు తక్షణం కదలాలి. అవసరమైన కార్యాచరణ రూపొందించాలి. జనం ప్రాణాలు కాపాడాలి.

## మక్క కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులతో దీవస్తే వాటికీ ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- మక్క నిల్వలకు స్థలాలు గుర్తించి వెంటనే తరలింపు చర్యలు.**

**- రైతులకు చెల్లింపులు ఆలస్యం లేకుండా పూర్తి చేయాలి**

**- అకాల వర్షాల నేపథ్యంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలుపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మక్క కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులతో వస్తే వాటికీ ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందని, ఈ విషయం ప్రతి రైతుకు తెలిసేలా అధికారుల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో మక్క, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆదివారం రాత్రి సంబంధిత అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ మక్క కొనుగోళ్ల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొనుగోలు చేసిన మక్కను భద్రపరచేందుకు తగిన స్థలాలను గుర్తించి వెంటనే తరలించాలని సూచించారు.వర్షాలకు తడిసిన మక్కను తప్పనిసరిగా ఆరబెట్టి తర్వాత మాత్రమే లోడ్ చేయాలని ఆదేశించారు. కొణిజర్ల, చింతకాని, మద్దులపల్లి ప్రాంతాల్లో మక్క నిల్వలు ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. 60 వేల టన్నులు రైతుల నుంచి వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రవాణాకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలని, లోడింగ్ హమాలీల సమస్యలను తగ్గించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ పరిధిలోని 40 కేంద్రాల్లో కొనుగోలు జరుగుతున్న మక్కలో ఎంత మోతాదు వర్షాలకు తడిసిందో 24 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రైతులు గన్నీ బ్యాగులతో మక్క తీసుకొచ్చినా వాటికీ చెల్లింపులు చేస్తామని స్పష్టంగా తెలియజేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో దీనిపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పెద్దగా నష్టం సమాచారం లేనప్పటికీ, వాతావరణ నిపుణుల హెచ్చరికల మేరకు సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం వరకు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం లారీలు సిద్ధంగా ఉంచాలని, అదనపు వాహనాలను వినియోగించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు సంబంధించి 36 వేల టన్నుల ధాన్యం వచ్చినప్పటికీ ఇప్పటివరకు 20 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేసినందున పెండింగ్ కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐకేపీ పరిధిలో పెండెన్సీ ఎక్కువగా ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.కూసుమంచి మండలంలో తడిసిన ధాన్యాన్ని లారీల ద్వారా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు తరలించి అన్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు చెల్లింపులు నిరంతరం జరుగుతూ ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎం మార్క్ ఫెడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, సంబంధిత అధికారులు, సహకార అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో 'ఎగ్జిట్' డెమోక్రసీ?

బెంగాల్‌ను గెలవడానికి బీజేపీ వాళ్లు సర్వశక్తుల్నీ ధారపోశారు. రాజ్యాంగ వ్యవస్థల్ని కూడా దుర్వినియోగం చేస్తున్నారని మమతా బెనర్జీ చేస్తున్న వాదన అరణ్య రోదనగా మారిపోయింది. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో ఒక సూపర్‌వైజర్‌గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని తప్పనిసరిగా నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఒక తాఖీదును పంపించింది. ఈ తాఖీదు బెంగాల్‌కు మాత్రమే వర్తిస్తుందట! తృణమూల్ వర్గాలు ఇస్తున్న సమాచారం ప్రకారం ఇప్పటికే 2023లో ఇటువంటి నిబంధనను ఎన్నికల సంఘం అమల్లోకి తెచ్చింది. లెక్కింపు కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులుగా కేంద్ర ఉద్యోగుల్ని నియమించాలన్నది ఆ నిబంధన. ఇది దేశవ్యాప్తంగా అమల్లోనే ఉన్నది. దీనికి అదనంగా ఒక సూపర్‌వైజర్‌ను కూడా విధిగా కేంద్ర ఉద్యోగినే నియమించాలని బెంగాల్ కోసం మరో ఆదేశం జారీ అయింది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తృణమూల్ పార్టీ హైకోర్టు మెట్లెక్కింది. అక్కడ దానికి ఓదార్పు దొరకలేదు. సుప్రీంకోర్టుకు వెళ్లింది. శనివారం నాడు సుప్రీంకోర్టు కూడా పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల సంఘం విధివిధానాల్లో జోక్యం చేసుకోకూడదన్న యాంత్రిక వైఖరికి అనుగుణంగా న్యాయవ్యవస్థ స్పందించింది. అంతే తప్ప పిటీషనర్ల ఆందోళనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించలేదని భావించాలి. ఒక నిర్దిష్ట సమయంలో అప్పటి సమాజంలోని ఆధిపత్య శక్తుల భావజాలం ప్రభావం అన్ని వ్యవస్థల మీదా అంతో ఇంతో పడుతుందేమో. అటువంటి సందర్భాల్లో ఆయా వ్యవస్థల్లో సృజనశీలత స్థానాన్ని యాంత్రికత ఆక్రమించవచ్చు. ఆరాధనా మందిరం మారితే దళితుల ఎస్సీ హోదా పోతుందని ఇటీవలే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఇదే కోణంలో అర్థం చేసుకోవలసి ఉంటుంది. జస్టిస్ కృష్ణయ్యర్, ఓ. చిన్నపరెడ్డి, హెచ్‌ఆర్ ఖన్నా, పిఎన్ భగవతి వంటి న్యాయమూర్తులు ఇప్పుడు గుర్తుకొస్తున్నారు. ఇప్పుడు ప్రణయ్‌రాయ్ వంటి జర్నలిస్టులు, యోగేంద్ర యాదవ్ వంటి సెఫాలజిస్టులు కూడా గుర్తుకొస్తున్నారు. దేశ మీడియా రంగంలో టీవీ వార్తల శకం ప్రారంభమైన తర్వాత ఆ తొలితరం అందించిన ప్రీ పోల్ సర్వేలు, ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎంత సూపర్ హిట్ అయ్యేవో చాలామందికి గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలకు లొంగని నిక్కచ్చితనం, కచ్చితత్వం నాటి సెఫాలజీని ముందుకు నడిపించాయి. మీడియా రంగాన్ని ఆధిపత్య శక్తులు తమ ఉక్కు పిడికిట్లోకి తీసుకోవడం ప్రారంభించిన తర్వాత ప్రణయ్‌రాయ్ వంటి వాళ్లు తాము స్థాపించిన సంస్థల నుంచే నిస్సహాయంగా బయటకు నడవాల్సి వచ్చిన విషాద దృశ్యాలను చూడవలసి వచ్చింది. అయినా, ప్రణయ్‌రాయ్‌లోని పాత్రికేయుడు ఓడిపోలేదు. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంలో డెబ్బయ్ ఆరేళ్ల 'ఆ యువకుడు' ఒక సాధారణ క్షేత్రస్థాయి రిపోర్టర్ మాదిరిగా సెల్‌ఫోన్ చేతిలో పట్టుకొని ప్రజలను ఇంటర్వ్యూ చేస్తున్న దృశ్యాలకు సోషల్ మీడియాలో వేలాదిమంది జేజేలు పలికారు. మీడియా రంగం విస్తరించింది. టెక్నాలజీ పెరిగింది. గతంతో పోలిస్తే ప్రజాభిప్రాయాన్ని మదింపు వేయడంలో మరింత కచ్చితత్వం ఉండే అవకాశాలు ఇప్పుడే ఎక్కువున్నాయి. కానీ ఆధిపత్య శక్తుల ఆదేశాల మేరకు మీడియా సంస్థలు రాజీపడుతున్నాయనే విమర్శలు ఎక్కువగా వినపడుతున్నాయి. ఫలితంగా ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో సక్సెస్ రేట్ కూడా తగ్గుముఖం పట్టింది. ఇప్పుడున్న సర్వే సంస్థల్లో 'యాక్సిస్ మై ఇండియా'కు సక్సెస్ రేట్ కొంచెం ఎక్కువ. ఈ సంస్థ 'ఇండియా టుడే'తో కలిసి తన సర్వే ఫలితాలను వెల్లడిస్తుందనే సంగతి తెలిసిందే. బెంగాల్ రెండో దశ పోలింగ్ పూర్తికాగానే అన్ని ఛానెళ్ళు, అన్ని సర్వే సంస్థలూ ఎగ్జిట్ పోల్ ఫలితాలను ప్రకటించాయి. ఇండియా టుడే కూడా యాక్సిస్ మై ఇండియా చేసిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను ప్రకటించింది. దేశంలో ఇంకే




సర్వే సంస్థ గానీ, మీడియా సంస్థగానీ ఊహించని విధంగా తమిళనాడులో టీవీకే పార్టీ గెలిచే అవకాశముందని ప్రకటించి యాక్సిస్ మై ఇండియా సంచలనం సృష్టించింది. ఒక్క బెంగాల్ ఎగ్జిట్ పోల్‌ను మాత్రం మరుసటి రోజుకు వాయిదా వేశారు. మరుసటి రోజు కూడా ఆశాభంగమే మిగిలింది. బెంగాల్ ఎగ్జిట్ ఫలితాలను ప్రకటించబోవడం లేదని సర్వే సంస్థ ఎమ్‌డీ ప్రదీప్ గుప్తా ప్రకటించారు. ఇదొక అనూహ్యమైన పరిణామం. బెంగాల్‌పై అస్త్రసన్యాసానికి ఆయన చెప్పిన కారణం నమ్మశక్యంగా లేదు. మెజారిటీ ప్రజలు తమ అభిప్రాయాలను స్పష్టంగా చెప్పకపోవడం వల్ల ఫలితాన్ని అంచనా వేయలేకపోతున్నామని ఆయన చెప్పారు. ఇదే అసలు కారణమైతే ముందురోజే ఈ సంగతిని చెప్పి ఉండవచ్చు. తొలిదశ ఎన్నికలు అంతకు వారం రోజుల ముందే జరిగాయి. తొలిదశ జరిగిన ప్రాంతంలో ప్రజలు తమ అభిప్రాయాలను చెప్పి రెండో దశలో చెప్పకుండా ఉన్నారా? తాము క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మాట్లాడినందువల్ల ఎవరికీ చిక్కని విధంగా తమిళనాడు నాడి తమకు చిక్కిందని చెప్పుకున్న యాక్సిస్ మై ఇండియా, కీలకమైన బెంగాల్ నాడిని ఎందుకు పట్టుకోలేకపోయిందో వివరణ ఇవ్వాల్సి ఉన్నది. ఎవరి ఒత్తిడికో లొంగి ప్రదీప్ గుప్తా బెంగాల్ ఎగ్జిట్ పోల్ ఫలితాలను ప్రకటించకుండా దాచారనే అభిప్రాయం బలపడుతున్నది. సక్సెస్ రేట్ ఎక్కువగా ఉన్న ఒక సంస్థ ఎగ్జిట్ ఫలితాలను ఆపేసినంత మాత్రాన ఆ 'బలమైన' పార్టీకి కలిగే లాభం ఏముంటుంది? ప్రజాభిప్రాయానికి భిన్నమైన ఫలితాలు కౌంటింగ్ రోజు వెలువడే అవకాశముంటుందా?.. ఉంటే, ఎలా సాధ్యం? ఒక్క బెంగాల్‌కు మాత్రమే కౌంటింగ్ సూపర్‌వైజర్లు కూడా కేంద్ర సిబ్బందే ఎందుకు కావాల్సి వచ్చిందో? ఒక్క బెంగాల్ ప్రజల నాడిని పసిగట్టడంలోనే తన అశక్తతను ఆఖరి నిమిషంలో మాత్రమే ప్రదీప్ గుప్తా ఎందుకు వ్యక్తం చేశారో? ఒక్క బెంగాల్‌లోనే 'సర్' కార్యక్రమంతో 91 లక్షల ఓట్లు ఎందుకు గల్లంతయ్యాయో? తమ పేరు తొలగింపును పునఃపరిశీలించాలని దరఖాస్తులు పెట్టుకున్న లక్షలాది మందిలో కేవలం వెయ్యిమందికి మాత్రమే ఊరట లభించడానికి కారణమేమిటో? ఎన్నికలు ముగిసిన తర్వాతనే మిగిలిన దరఖాస్తులు పరిశీలిస్తామని చెప్పడమేమిటో? ఇటువంటి పలు సందేహాలు తలెత్తడం సహజం. ఎట్టి పరిస్థితుల్లోనైనా బెంగాల్‌లో గెలిచి తీరాల్సిందేనని బీజేపీ చేస్తున్న విశ్వప్రయత్నాల్లో ఇవన్నీ భాగమని తృణమూల్ భావిస్తున్నది. బెంగాల్ గెలుపునకు బీజేపీ ఒక చారిత్రాత్మకమైన ప్రాధాన్యాన్ని ఆపాదించుకుంటున్నది. ఇటీవలనే అధికారం చేపట్టిన బిహార్‌కు తోడు బెంగాల్‌ను కూడా గెలుచుకుంటే ఆర్యావర్త కాషాయీకరణ పూర్తవుతుంది. బీజేపీ మాతృసంస్థ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామాప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం బెంగాల్ గెలుపుతో ఈ చారిత్రక పరిణామం పూర్తవుతుంది. ఇక మిగిలేది దక్షిణాపథమే. కొన్ని వర్తమాన కీలక పరిణామాలు చారిత్రక సందర్భాలను స్ఫురణకు తెస్తాయి. పోలికలు కనిపిస్తాయి. పద్దెనిమిదో శతాబ్దం ఉత్తరార్ధంలో బెంగాల్ నవాబు సిరాజ్ ఉద్దౌలాపై బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ సేనలు ప్లాసీ యుద్ధంలో విజయం సాధించడంతో భారత్‌లో ఇంగ్లిష్ పాలనకు తొలి అడుగు పడింది. బెంగాల్‌లో గెలిస్తే ఆర్యావర్త కాషాయీకరణలో బీజేపీ తుది అడుగు పూర్తవుతుంది. బలీయమైన బెంగాల్ నవాబును ఓడించడానికి ఈస్టిండియా కంపెనీ సేనాని రాబర్ట్ క్లైవ్ మోసపూరితమైన ఎత్తుగడలు వేశాడనీ, అతని సుపీరియర్ ఆయుధ టెక్నాలజీ కూడా అందుకు తోడ్పడిందనీ చరిత్ర చెబుతున్నది. బెంగాల్‌లో గెలవడానికి బీజేపీ కూడా మోసపూరితమైన ఎత్తుగడలు వేస్తున్నదని తృణమూల్ ఆరోపిస్తున్నది. ఆరోపణల్లో ఎంతో కొంత నిజముండదని చెప్పలేము. అంతమాత్రాన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ పదిహేనేళ్లు బెంగాల్‌ను పవిత్రంగా పరిపాలించిందని కూడా చెప్పలేము. గూండా గ్యాంగులు, అరాచక శక్తులు పాలక పార్టీ నీడలో వ్యవస్థీకృత రూపం దాల్చాయనీ, ఎన్నికల సందర్భాల్లో అవి పార్టీ తరఫున పని చేస్తున్నాయన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. అరాచక శక్తులు రాజకీయ సైన్యంగా పనిచేయడం మమతా బెనర్జీతోనే ప్రారంభం కాలేదు. నక్సల్బరీ అలజడి సద్దుమణుగుతున్న కాలంలో డెబ్బయ్యవ దశకం తొలి రోజుల్లో అప్పటి ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రే హయాంలోనే ఈ రౌడీ రాజకీయ ముఠాలు ప్రారంభమయ్యాయని చెబుతారు. అన్నిరకాల వామపక్ష శక్తుల మీద, ముఖ్యంగా సీపీఎం శ్రేణుల మీద దాడులకు ఈ ముఠాలను ప్రేరేపించేవారు. సీపీఎం అగ్రనాయకుడు జ్యోతిబసు మీద కూడా ఆ రోజుల్లో హత్యాప్రయత్నం జరిగింది. ముప్పయ్ నాలుగేళ్లపాటు నిరాటంకంగా సాగిన వామపక్ష కూటమి పాలనలో కూడా రౌడీ ముఠాలను రాజకీయ అవసరాలకు వాడుకున్నారనే విమర్శ ఉన్నది. కాకపోతే, సమర్థవంతంగా భూసంస్కరణలు అమలు చేయడం, పాలనా వికేంద్రీకరణ, అవినీతి రాహిత్యం, నాయకత్వ నిరాడంబరత వంటి కారణాల వలన ఈ వ్యవహారం పెద్దగా వివాదాస్పదం కాలేదు. మమతా బెనర్జీ పాలన మళ్లీ సిద్ధార్థ శంకర్ రే వారసత్వాన్ని స్వీకరించిందనే విమర్శలున్నాయి. మమతా బెనర్జీ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి, ప్రభుత్వ వ్యతిరేకత కూడా జనంలో ఉన్నది. కాకపోతే బెంగాల్‌ను గెలవాలనే 'చారిత్రక కర్తవ్యం' ఊపులో బీజేపీ నాయకత్వం ప్రదర్శిస్తున్న అత్యుత్సాహం, డజన్లకొద్దీ కేంద్ర మంత్రులూ, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను మోహరించడం, బెంగాల్‌పై యుద్ధం మాదిరిగా ఎన్నికల ప్రచారాన్ని మార్చడం వల్ల తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 'బెంగాలీ అస్మిత' (బెంగాల్ ఆత్మగౌరవం) ను ముందుకు తోసింది. బెంగాలీ అస్మితపై హిందూ పరిచయ్ (హిందూ భావజాలం)తో దాడి చేస్తున్నారని విస్తృతంగా ప్రచారం చేసింది. తమ భాషా సంస్కృతులకు బెంగాలీలు, తమిళులు ఎంత ప్రాధాన్యతనిస్తారో మనకు తెలిసిన విషయమే. తమ పార్టీ బెంగాలీ బెటాలియన్‌తోనే మమతపై ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ పోరాడి ఉంటే మమత ఖాయంగా ఓడిపోయేదేమో! కానీ వ్యవస్థల మాటున నిలబడి అప్రజాస్వామిక పద్ధతులతో, మోసపూరితమైన ఎత్తుగడలతో బెంగాలీ అస్మితను ఒకవేళ గెలిస్తే, ఇకముందు దేశ భవిష్యత్తు ఎటువంటి దారిలో పయనిస్తుందోనన్నదే ప్రజాస్వామ్య శక్తుల ఆందోళన!

# జంతువుల నుంచి మనుషులకు ఏటా 5 కొత్త వ్యాధులు..!



సృష్టిలో ప్రతి జీవరాశి తన మనుగడను కొనసాగించడానికి శక్తి అత్యవసరం. ఈ శక్తి ప్రధానంగా ఆహారం ద్వారానే లభిస్తుంది. ముఖ్యంగా మానవాళికి అవసరమైన పోషకాలు పంటలు, పశుసంపద ద్వారా లభించే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటాయి. పశువైద్యులు కేవలం జంతువులకు చికిత్స చేసే వైద్యులు మాత్రమే కాదు. ఆహార భద్రతకు రక్షకులు కూడా. ఆరోగ్యదాయక పశుపోషణ ద్వారా ప్రజారోగ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నారు. 'పశు వైద్యులు-- ఆహార ఆరోగ్య సంరక్షకులు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని జరుపుకోవటం అత్యంత సముచితం. పశు సంపద ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. పెరుగుతున్న జనాభా, మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పోషక అవసరాల నేపథ్యంలో పశు వైద్య రంగం ప్రాముఖ్యత మరింత పెరుగుతోంది. మన పూర్వీకులు పశువులను, ప్రకృతిని సమానంగా గౌరవించి, పర్యావరణహితమైన విధానాలతో వ్యవసాయం, జీవన విధానాన్ని అభివృద్ధి చేశారు. ఈ సమతుల్య జీవన విధానాన్ని మళ్లీ ఆచరిస్తే, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవితం అందించవచ్చు.

## ఆరోగ్యంపై సమగ్ర దృక్పథం

పశువైద్యం కేవలం జంతువుల వైద్యంతో పరిమితం కాకుండా.. మనుషుల ఆరోగ్యం, పశువుల ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం వేర్వేరు కాదు అంతా ఒక్కటే (వన్ హెల్త్) అనే సమగ్ర విధానాన్ని అనుసరిస్తుంది. ఈ మూడూ పరస్పరం అనుసంధానమైనవి. పశు వైద్యులు పశువుల ఆరోగ్యాన్ని మాత్రమే కాపాడటమే కాకుండా పరోక్షంగా ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తున్నారు. ముఖ్యంగా ఆహారంగా ఉపయోగించే పశువులకు చికిత్స ఇచ్చేటప్పుడు మందుల అవశేషాలు పాలు, మాంసం, గుడ్లు వంటి ఆహార పదార్థాలలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత కీలకం.

## సంక్రమిత వ్యాధుల నియంత్రణ

పశువుల నుండి మనుషులకు, అలాగే మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారు. ఉదాహరణకు: రేబీస్, బ్రూసెల్లోసిస్, టీవీ వంటివి. ప్రస్తుతం గుర్తించిన సంక్రమిత వ్యాధులలో సుమారు 60% జంతువుల ద్వారా వ్యాపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం కనీసం 5 కొత్త వ్యాధులు జంతువుల నుండి మనుషులకు వస్తున్నాయని అంచనా. అరణ్య ప్రాంతాలలో మానవ జోక్యం పెరగటం ఈ వ్యాధుల వ్యాప్తికి ముఖ్య కారణం. ఈ నేపథ్యంలో పశువైద్యులు ఆధునిక సాంకేతిక పద్ధతులతో వ్యాధులను ముందుగానే గుర్తించి నియంత్రించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

## యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ప్రపంచ ఆరోగ్యానికి అత్యంత పెద్ద సవాళ్లలో ఒకటి. అనవసరంగా, అధికంగా యాంటీ బయోటిక్స్ వాడటం వల్ల మందుల ప్రభావం తగ్గుతుంది. ఆహారంలో అవశేషాలు చేరి ప్రజారోగ్యానికి హాని కలుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి పశువైద్యులు బాధ్యతాయుతమైన ఔషధ వినియోగాన్ని ప్రోత్సహించాలి. పశుసంపద సుస్థిర ఆహార భద్రతలో కీలకపాత్ర పోషిస్తోంది. ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) అంచనాలప్రకారం, ప్రపంచానికి అవసరమైన ప్రోటీన్‌లో సుమారు 30--40% జంతువుల నుంచి లభిస్తుంది. అయితే, ప్రతి సంవత్సరం సుమారు 20% ఆహారం పశువ్యాధుల వల్ల కోల్పోతున్నాం. పశువుల విసర్జితాల పునర్వినియోగం ద్వారా సేంద్రియ వ్యవసాయం, గోఆధారిత వ్యవసాయం వర్ధిల్లుతుంది. తద్వారా పర్యావరణం, పశువులు, మనుషుల మధ్య సమన్వయంతో ఆహార గొలుసును కాపాడుకోవచ్చు.

## 14.5% వరకు పశువుల ఉద్గారాలు

ప్రస్తుతం పశువైద్య రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు వాతావరణ మార్పు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 14.5% హరిత గృహ ఉద్గార వాయువులు పశుసంపద నుంచి వెలువడుతున్నాయని అంచనా. దీర్ఘకాలిక సగటు ప్రపంచ ఉష్ణోగ్రత 1 డిగ్రీల సెల్షియస్ పెరిగితే 10--15% వరకు పశువుల పెరుగుదల, వ్యవసాయోత్పత్తి తగ్గుతుంది. అయితే, పశుసంపద మనకు ముఖ్యమైన ప్రోటీన్ వనరుగా కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో పశువైద్యులు మీథేన్ ఉద్గారాలను తగ్గించే పద్ధతులు, సుస్థిర పశుసంవర్ధన విధానాలు, కార్బన్ క్రెడిట్ అవకాశాలపై దృష్టి సారిస్తున్నారు. రైతులకు అదనపు ఆదాయం కల్పించే విధంగా కార్బన్ మార్కెట్‌లో భాగస్వామ్యం కల్పించడం కూడా ఒక ముఖ్య లక్ష్యం.

## మీథేన్ ఉద్గారాలు

ప్రపంచంలో అత్యధిక పశుసంపద కలిగిన దేశం మనదే. ఎఫ్ఏఓ, ఐసీఏఆర్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం హరిత గృహ వాయువు ఉద్గారాల్లో సుమారు 14--16% వ్యవసాయం నుంచి వెలువడుతుంటే, అందులో పశుసంపద ఉద్గారాల వాటా 55--60%. పాల ఉత్పత్తిలో దేశంలోనే ముఖ్య రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఏపీలో వ్యవసాయ ఉద్గారాల్లో పశు సంపద వాటా 30--35%గా ఉంది. ముఖ్యంగా డెయిరీ రంగంలో గేదెల ద్వారా ఎక్కువ మీథేన్ వెలువడుతోందని అంచనా. నెమరు వేసేటప్పుడు జీర్ణప్రక్రియ వల్ల వెలువడే మీథేన్ పశు ఉద్గారాల్లో 85%ను ఆక్రమిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో వెలువడే వ్యవసాయ ఉద్గారాలలో పశుసంపద ఉద్గారాల వాటా 25--30%. తెలంగాణలో గొర్రెలు, మేకల సంఖ్య అధికంగా ఉండటం వల్ల ఉద్గారాల తీరు భిన్నంగాఉంటుంది. తెలంగాణ ఎస్ఏపీసీసీ చెబుతున్న దాని ప్రకారం మీథేన్ ఉద్గారాలు పశువుల నుండే ఎక్కువ వెలువడుతున్నాయి.

## ముఖ్యమైన విశేషాలు

ప్రపంచంలోని అన్ని దేశాల కంటే మన దేశంలో పశుసంపద ఎక్కువ. కానీ తక్కువ. కానీ, ముఖ్యంగా ఒక్కో పశువు తలసరి ఉత్పాదకత తక్కువ. ప్రపంచంలోని గేదెల సంఖ్యలో 50% మన దేశంలోనే ఉంది. ఈ కారణంగా మొత్తం ఉద్గారాలు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి క్రమంలో వెలువడే ఉద్గారాలను తగ్గించే అవకాశం ఉంది. పశువైద్యులు కేవలం జంతువుల వైద్యులు మాత్రమే కాదు. ఆహార భద్రతకు రక్షకులు కూడా. ఆరోగ్యదాయక పశుపోషణ ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నారు. పర్యావరణ సమతుల్యతకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. వన్ హెల్త్ దృక్పథంతో పశువైద్యులు సమగ్ర సుస్థిర అభివృద్ధికి మార్గం సుగమం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'పశు వైద్యులు- ఆహార, ఆరోగ్య సంరక్షకులు' అనటంలో ఎంతమాత్రమూ అతిశయోక్తి లేదు.

# ముంచుకొస్తున్న వ్యవసాయ, ఆహార విపత్తు! ఎఫ్ఏఓ ఆందోళన



అత్యవసర వ్యవసాయ ఉత్పాదకాలైన ఎరువుల ఉత్పత్తి కోసం సహజ వాయువును తీసుకువెళ్లే ఓడలను హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించటాన్ని వెంటనే పునఃప్రారంభించకపోతే ప్రపంచ ఆహార ధరలు ఈ ఏడాది చివర్లో విపరీతంగా పెరిగే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) తీవ్రస్వరంతో హెచ్చరిస్తోంది. హార్ముజ్ జలసంధిలో రవాణాకు దీర్ఘకాలిక అంతరాయాలు కోవిడ్--19 అనంతర కాలాన్ని గుర్తుచేసే విధంగా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను, సరఫరా గొలుసులో ఆటంకాలను ప్రేరేపించగలవని ఎఫ్ఏఓ హెచ్చరించింది. పంటల క్యాలెండర్ల ప్రకారం ఎరువులు, ఇంధన ఉత్పాదకాలు సకాలంలో అందకపోవటం, అధిక ధరల కారణంగా పేద దేశాలు అత్యధిక ప్రమాదంలోకి కూరుకుపోతున్నాయని ఎఫ్ఏఓ ముఖ్య ఆర్థికవేత్త మాక్సిమో టొరెరో ఆందోళన వ్యక్తం చేశారు. ఎఫ్ఏఓ ఆర్థిక విభాగం డైరెక్టర్ డేవిడ్ లాబోర్డ్‌తో కలిసి ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు. ముడి చమురు, నత్రజని ఎరువుల తయారీకి ఉపయోగించే సహజ వాయువు, ఇంకా ఇతర ఎరువులు రవాణా కావడం లేదు. ఫాస్ఫేట్ ఎరువుల తయారీకి ఉపయోగించే సల్ఫర్ రవాణా కూడా స్తంభించిందని ఆయన అన్నారు. నౌకలు కదలకపోతే, ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ--ఆహార వ్యవస్థకు, ఆర్థిక వృద్ధికి, ఇంకా అనేక రంగాల రోజువారీ కార్యకలాపాలకు అవసరమైన కీలక వనరులపై గణనీయమైన ప్రభావం పడుతుందని టొరెరో హెచ్చరించారు. రాబోయే రోజుల్లో నౌకలు కదలడం ప్రారంభిస్తాయని ఆశిస్తున్నానన్నారు.

## 'సమయం గడిచిపోతోంది..'

'సమయం గడిచిపోతోంద'ని ఎఫ్ఏఓ ప్రధాన ఆర్థికవేత్త టొరెరో అన్నారు. వ్యవసాయ--ఆహార వ్యవస్థకు సంబంధించిన ప్రతిదీ పంటల క్యాలెండర్‌తో ముడిపడి ఉందని వివరించారు. మనం పంటల క్యాలెండర్‌ను పాటించకపోతే, విత్తనాలు/ నాట్లు వేసే సమయంలో రైతుల దగ్గర పెట్టుబడులు లేకపోతే తక్కువ పెట్టుబడులతో వ్యవసాయం చేయవలసి వస్తుంది. అందువల్ల రానున్న ఒకటి, రెండు పంటకాలాల్లో దిగుబడులు తగ్గిపోవచ్చు. అలాగే ఆహారం, నిత్యావసరాల ధరలు పెరిగిపోవచ్చు. ప్రస్తుతం మనం ఈ అత్యవసర పరిస్థితిలో ఉన్నాం. దీనివల్ల వడ్డీ రేట్లు పెరుగుతాయని, అది ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందన్నారు. కోవిడ్--19 నుండి కోలుకున్న తర్వాత అనుసరించిన విధానాల మాదిరిగానే, అన్ని దేశాలు ధరలను తగ్గించే విధానాలను అమలు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, ఈ నౌకలు ఇప్పుడు కదలడం ప్రారంభించడం చాలా ముఖ్యం అని టొరెరో నొక్కి చెప్పారు.

## ఆహార పంటల సాగు తగ్గొచ్చు

ధరల సూచి ఏప్రిల్‌లో పెరుగుతోందని, మేలో అది మరింత తీవ్రమవుతుందని టొరెరో పేర్కొన్నారు. ఎరువుల లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికలను మార్చుకోవాలా వద్దా? పెరిగిన చమురు ధరలతో ప్రయోజనం పొందడానికి జీవ ఇంధనాల ఉత్పత్తికి అనువైన పంటల సాగుకు ఎక్కువ భూమిని, వనరులను కేటాయించటంపై రైతులు నిర్ణయాలు తీసుకుంటారు. దీని వల్ల ప్రపంచ ఆహార సరఫరా తగ్గిపోతుంది. అందుకే కాల్పుల విరమణ కొనసాగడం, జలసంధిలోని నౌకలు కదలటం అత్యవసరమని అన్నారు. ముఖ్యంగా ఇంధనం, ఎరువులపై ఎగుమతి ఆంక్షలను నివారించాలని ఎఫ్ఏఓ అన్ని దేశాలను కోరింది.

# వృథా కానీ ఎకానమీగా వెదురు.. సాగు ఒక్కటే చాలదు!

వెదురు వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ఔషధ గుణాల దగ్గరి నుంచి సౌందర్య సాధనాల తయారీలోనూ దీని వినియోగం పెరిగింది. దీంతో భారత్ సహా చాలా దేశాలు సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాయి. అయితే పంటకు ప్రాముఖ్యత ఇచ్చినంత మాత్రన సరిపోదంటున్నారు శాస్త్రవేత్తలు. వెదురు విప్లవం సాగుకే పరిమితం కాకూడదని, దాన్నో ఎకానమీగా మారాలంటే రీసెర్చ్ అవసరమని అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ (నీతిఆయోగ్)--×జూా=--నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సీఈవో డాక్టర్ ఆదర్శ గౌడ. మరి అదెలాగో ఆయన మాటల్లోనే సవివరంగా తెలుసుకుందాం.. వెదురు ఇండస్ట్రీని తీసుకురావాలంటే.. కేవలం భావోద్వేగ ప్రచారాలు, హ్యాష్ ట్యాగులు కాదని.. రీసెర్చులు జరిగితేనే ఆ పరిశ్రమలు నిలబడతాయని చెబుతున్నారు ఆదర్శ గౌడ. ఆ అవసరం ఎందుకో ఆయన వివరించారు. ఐరన్ వెదురు షూట్స్‌లోని చేదు రుచి కారణమైన బయో--యాక్టివ్ ఫ్లేవనోయిడ్లు, ఫెనాలిక్ కంపౌండ్లు, ప్రాసెసింగ్ చేయకపోతే హానికరమైన సైనోజెనిక్ గ్లైకోసైడ్లను సూచిస్తుందని చెబుతున్నారాయన. ఈ చేదులో ఆంటీ--డయాబెటిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు సాగుతున్నాయని.. రక్తంలో చక్కెర నియంత్రణకు తోడ్పడే ఫంక్షనల్ ఫుడ్‌గా నిలిచే అవకాశాలు ఉన్నప్పటికీ, శాస్త్రీయ ధృవీకరణ, సేఫ్ ప్రాసెసింగ్ కీలకమని ఆయన హెచ్చరించారు. అలాగే ఐరన్ వెదురులో తక్కువ సిలికా కంటెంట్ ఉండటంతో ఎకో--టూరిజం పార్కులు, వినోద అరణ్యాలు వంటి పర్యావరణ హితమైనవి తీసుకురావొచ్చని అన్నారు. దీంతోపాటు వెదురు ఫైబర్‌తో తయారయ్యే ఎండీఎఫ్ బోర్డులు రైలు మార్గాల సౌండ్ బ్యారియర్లు, భవనాల ఇన్సులేషన్, అకౌస్టిక్ ప్యానెల్స్ వంటి రంగాల్లో భారీ మార్కెట్‌ను ఆకర్షించే సామర్థ్యం ఉందన్నారు. అలాగే వెదురు ఆకులు, కొమ్మలతో తయారయ్యే బయోడిగ్రేడబుల్ ఎగ్ ట్రేస్, ప్లేట్లు, ప్యాకేజింగ్ పల్ప్ ప్లాస్టిక్‌కి అడ్డుకట్ట వెయ్యొచ్చు. పైగా అగ్రికల్చరల్ వ్యర్థాన్ని ఆదాయంగా మార్చే గొనంన అవకాశం కూడా అని అన్నారు. ఆఖరికి వెదురు ఆకులు, కొమ్మలతో తయారయ్యే బయోడిగ్రేడబుల్ ఎగ్ ట్రేస్, ప్లేట్లు, ప్యాకేజింగ్ పల్ప్ ప్లాస్టిక్‌కి అడ్డకట్ట వెయ్యొచ్చని చెప్పారు. అలాగే వెదురు షూట్స్(తినదగిని వెదురు లేత రెమ్మలు) స్నాక్స్‌గా, ఫ్లవర్, ఫెర్మెంటెడ్ ఫుడ్స్, అలాగే టెక్స్‌టైల్ ఫైబర్లు, పశువుల మేత, మెడికల్ ఎక్స్‌ట్రాక్టుల వరకు దీన్ని విస్తరించవచ్చని చెబుతున్నారు. ఇవన్నీ జరగాలంటే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ వల్లే సాధ్యమని, ఇది కేవలం ల్యాబ్ కాదని పరిశ్రమకు బ్రెయిన్ లాంటిదని చెబుతున్నారు.



**- ఈ సెంటర్ ద్వారా ఉపయోగాలేంటంటే..**

ఎలాంటి చోట వెదురు పెంచాలో రైతులకు చెప్పడం

ఎలాంటి వెదురు మొక్కలను పెంచాలో రైతులకు సూచనలు ఇవ్వడం..

ఏ పొడక్ట్‌లకు మార్కెట్ సుస్థిరమో ఇన్వెస్టర్లకు క్లారిటీ

ఏ రంగాల్లో సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలో ప్రభుత్వానికి గైడ్

స్టాండర్డ్స్, క్వాలిటీ కంట్రోల్, పేటెంటబుల్ ఇన్నొవేషన్లు సిస్టమాటిక్‌గా బయటకు రావడం

అంతేగాదు ఈ ఆర్ అండ్ డీ సెంటర్ వల్ల నేరుగా ఇంజినీర్లు, టెక్నీషియన్లు, ప్రోడక్ట్ డెవలపర్లు, డేటా అనలిస్టులకు ఉద్యోగాలు వస్తాయని, పక్కనే రైతులు, ఇండస్ట్రీ వర్కర్లు, లాజిస్టిక్స్, మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్ రంగాల్లో కూడా కొత్త ఉపాధి అవకాశాలు తెరుచుకుంటాయని తెలిపారు. ఇది "లైవ్‌లీహుడ్ ప్రాజెక్ట్" స్థాయిలో ఉండే వెదురు సాగును, నిజమైన ఆర్థిక రంగంగా మారుస్తుందని డా. గౌడ అభిప్రాయపడ్డారు. అందువల్ల వీటిని సాగు ఒక్కటే భవిష్యత్తు కాదని, మరింత లోతుగా అధ్యయనం చేయడం దాని వాల్యూ తెలుసుకోవడం అత్యంత ముఖ్యమని నొక్కి చెప్పారు. అందువల్ల ఫిలిప్పీన్స్ వంటి దేశాల్లో వెదురు విప్లవం మొదలైంది. గ్రామీణ సమాజాన్ని పేదరికం నుంచి బయటపడేసే హీరోగా, భూమిని రక్షించే మొక్కగా, అలాగే నిర్మాణ రంగానికి ఆయువు పట్టుగా కీర్తిస్తున్నారు. అలాంటి వెదురు కలప పరిశ్రమ వాస్తవికతలోకి రావాలంటే పరిశోధనల్లో పెట్టుబడులు పెడితేనే సాధ్యమని లేదంటే ప్రచారంగానే మిగిలిపోతుందని హెచ్చరించారాయన.

# మహిళల నీటి కష్టాలు మూడురెట్లు!



ప్రపంచంలో మన దేశానికి ఉన్నది 4% మంచినీరు మాత్రమే. కానీ, ప్రపంచ జనాభాలో 18% మన దేశంలోనే నివశిస్తున్నారు. నీటి కొరత ఇప్పటికే మనకు పెనుసవాలుగా మారింది. ముఖ్యంగా వేసవిలో నీటి చుక్క కోసం అల్లాడే పరిస్థితి చాలా ప్రాంతాల్లో ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళలు, బాలికలు ప్రతిరోజూ నీటి సేకరణకు 25 కోట్ల గంటలు వెచ్చిస్తున్నారు. ఇది పురుషులు, బాలురు వెచ్చిస్తున్న దాని కంటే 3 రెట్లు ఎక్కువ. నీటి గణాంకాల గురించి సాధారణంగా క్యూబిక్ మీటర్లలో చెబుతూ ఉంటాం. కానీ ఈ ప్రతి సంఖ్య వెనుక ఒక మానవ ముఖం ఉంది. ఆ ముఖం, చాలా సార్లు, మహిళదే! ఇది కల్పన కాదు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునెస్కో, యూఎన్ ఉమెన్, భారత జలశక్తి మంత్రిత్వ శాఖ గణాంకాల సహితంగా నమోదు చేసిన వాస్తవం ఇదే. నీటి భద్రతే లింగ సమానత్వానికి భూమిక. ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మార్చి 22న 'ప్రపంచ నీటి దినోత్సవం' నిర్వహిస్తూ మనలో నీటి చైతన్యాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఈ ఏడాది ఇతివృత్తం: 'ప్రజలందరికీ నీరు: స్త్రీ పురుషులకు సమాన హక్కులు-- సమాన అవకాశాలు'. నీటి దినోత్సవ ప్రచార నినాదం: 'నీరు ప్రవహించే చోట, లింగ సమానత్వం వికసిస్తుంది'! అది సాగు నీరైనా, తాగు నీరైనా సరే.. నీటికి సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకునే సందర్భంలో అయినా మహిళల అభిప్రాయాలకు, ఆకాంక్షలకు సముచితమైన చోటివ్వటం ద్వారా సమానత్వాన్ని వికసింపజేయాలని ఐరాస పిలుపునిస్తోంది! ఇది మనందరం ఆలకించాల్సిన మానవీయమైన పిలుపు!! వ్యవసాయానికి అవసరమైన శ్రమను, గృహ, ఉత్పాదక అవసరాలకు నీటిని అందించడంలో మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికీ.. అధికారిక నీటి నిర్వహణ, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియల నుంచి వారిని క్రమపద్ధతిలో మినహాయిస్తున్నారు. వ్యవసాయ పనులను 37%-42% వరకు మహిళలే చేస్తున్నారు. ఒక పంట కాలంలో సగటున 3,300 గంటలు పనిచేస్తారు. పురుషుల 1,860 గంటలు మాత్రమే. కలుపు తీయటం, మొక్కలు నాటటం, నీరు పెట్టటం వంటి చేతులతో చేసే పనులు, ఎక్కువ నీరు అవసరమయ్యే పనులతో పాటు, పశువులకు నీరు పెట్టటం వంటి పశుపోషణ పనుల్లో ఎక్కువ భాగాన్ని చక్కబెట్టే బాధ్యతలను మహిళలు నెరవేర్చుతున్నారు. క్షేత్ర స్థాయిలో వీరే 'వాస్తవ' నీటి నిర్వాహకులు అయినప్పటికీ, వారి పాత్రను తక్కువగా చూస్తున్నారు.

## టైమ్ పావర్టీ

భూగర్భ జలమట్టాలు తగ్గిపోతున్నందున, మహిళలు నీటిని తెచ్చుకోవడానికి మరింత దూరం ప్రయాణించవలసి వస్తుంది. మన దేశంలో మహిళలు కొన్నిసార్లు దీనికోసం రోజూ నాలుగు గంటల వరకు సమయం వెచ్చిస్తున్నారు. బుందేల్‌ఖండ్, విదర్భ, రాయలసీమ వంటి కరువు పీడిత ప్రాంతాల్లో వేసవికాలంలో 15--20 లీటర్ల బిందెలను నెత్తిన పెట్టుకని రోజుకు 5--20 కిలోమీటర్ల దూరం నడచి మరీ కుటుంబాలకు మహిళలు, బాలికలు నీటిని సమకూర్చుతున్నారు. ఒక అంచనా ప్రకారం.. గ్రామీణ భారతీయ మహిళ నీటి సేకరణ కోసం 210 గంటల (27 పూర్తి పనిదినాలకు సరిపడా) సమయాన్ని ప్రతి ఏటా కేటాయిస్తోంది. ఇంట దగ్గరకే కుళాయి వస్తే ఈ సమయం అంతా మహిళలకు ఆదా అవుతుంది. ఈ శ్రమకు విలువ కడితే దేశం యావత్తూ ఒక రోజు ఆర్జించే ఆదాయానికి సమానం. ఈ పనుల వల్ల మహిళలు, బాలికలకు తీరిక దొరక్క (టైమ్ పావర్టీ) చదువు లేదా మరింత లాభదాయకమైన వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొనలేకపోతున్నారు. కేవలం 5% మంది మహిళలకు మాత్రమే కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయి. సోలార్ పంపులు వంటి వాతావరణ మార్పుల్ని తట్టుకునే టెక్నాలజీలు అందుబాటులో లేవు. అందు వల్ల, మహిళా రైతులు ఎక్కువగా కరువు బాధితులుగా మారుతున్నారు. వాతావరణ మార్పులను తట్టుకోగల సేంద్రియ వ్యవసాయ నమూనాలకు మహిళా రైతులు పెద్దపీట వేస్తున్నారు. చిరుధాన్యాలను పండించటం, ఆహారంలో భాగం చేసుకోవటంలోనూ మహిళా రైతులు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. ఇవన్నీ ఆహార భద్రతను పెంచుతాయని, నీటి వినియోగాన్ని తగ్గిస్తాయని అనేక సంస్థల అనుభవాలు నిరూపించాయి. పురుషులతో పోలిస్తే మహిళలు వాతావరణ మార్పుల పట్ల ఎక్కువ సున్నితంగా ఉంటారని చటర్జీ (2021) అధ్యయనంలో వెల్లడైంది. నీటి లభ్యత, వ్యవసాయ ఉత్పాదకత, పశువుల సమస్యలు వంటి వివిధ రంగాలలో పురుషుల కంటే మహిళలే వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తారని కూడా అధ్యయనాలు ఎత్తి చూపుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశం మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 55%--65% వాటా మహిళా రైతులదే. పురుష రైతులు వ్యవసాయ రంగాన్ని విడిచిపెట్టి, వ్యవసాయేతర రంగాలలో కూలీలుగా మారుతున్న ప్రస్తుత ధోరణిని బట్టి చూస్తే, భారతదేశంలో మహిళా రైతుల సంఖ్య పెరుగుతోంది.

## లింగ సమానత్వానికి అడ్డంకులు

మన దేశంలో నీటి హక్కులు సాధారణంగా భూ యాజమాన్యంతో ముడిపడి ఉంటాయి. సాగులో ఉన్న భూముల్లో కేవలం 13.5% మాత్రమే మహిళల ఆధీనంలో ఉన్నాయి. అధికారిక నీటి వినియోగదారుల సంఘాలు, సాగునీటి హక్కుల విషయంలో నిర్ణయాలు తీసుకోవటంలో మహిళల పాత్ర అంతంత మాత్రంగా మిగిలిపోయింది. సమావేశాలకు హాజరు కావడానికి భర్త అనుమతి అవసరం కావడం, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం లేకపోవడం, 'నీటిపారుదల పురుషుల పని' అనే భావన వంటివి నీటి నిర్వహణలో లింగ సమానత్వానికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. 2012లో ప్రభుత్వం ప్రకటించిన జాతీయ జల విధానం మహిళల అవసరాలను ప్రస్తావించింది. అయినప్పటికీ, జల పరిపాలనలో పురుషులతో సమానంగా మహిళలకు నిజంగా అవకాశాలు కల్పించడానికి ఇందులో నిర్దిష్ట మార్గదర్శకాలు లేవని విమర్శకులు వాదిస్తున్నారు.

## మహిళల మహా శ్రమ

ప్రతి రోజూ 20 కోట్ల మంది భారతీయులు నడిచి వెళ్లి దూరం నుంచి నీటిని తెచ్చుకుంటారు. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలు (భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ). భారతదేశ జనాభాలో దాదాపు సగం మంది, అంటే 60 కోట్ల మంది, తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నారు (నీతి ఆయోగ్ సీడబ్ల్యూఎంఐ 2018). ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ ఫలితంగా ప్రతిరోజూ మహిళలు నీటిని తెచ్చేందుకు ఖర్చు చేసే 5.5 కోట్ల గంటల సమయం ఆదా అవుతోంది (జల్ శక్తి మంత్రిత్వ శాఖ, 2023). ప్రపంచవ్యాప్తంగా మహిళలు, బాలికలు ప్రతిరోజూ నీటి సేకరణకు 25 కోట్ల గంటలు వెచ్చిస్తున్నారు. ఇది పురుషులు, బాలుర కంటే 3 రెట్లు ఎక్కువ (యూఎన్ ఉమెన్, 2024). ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా మహిళలు, అంటే మొత్తం మహిళల్లో 27 శాతానికి పైగా, సురక్షిత తాగునీటి సేవలను పొందలేకపోతున్నారు (యూఎన్ ఉమెన్/యూఎన్‌డిఈఎస్ఏ, 2023). సురక్షితమైన తాగునీరు అందక భారతదేశంలో ప్రతి సంవత్సరం 2 లక్షల మంది మరణిస్తున్నారు (నీతి ఆయోగ్ సీడబ్ల్యూఎంఐ). మన దేశంలోని నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటిలో 70 శాతం కలుషితమైంది. జల నాణ్యత సూచికలో 122 దేశాల్లోకెల్లా భారతదేశం 120వ స్థానంలో, చివరి నుంచి మూడో స్థానంలో, ఉంది (నీతి ఆయోగ్ / ప్రపంచ బ్యాంకు). ప్రపంచవ్యాప్తంగా 14% దేశాల్లో నీటికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొనడానికి ఇప్పటికీ ఎలాంటి యంత్రాంగాలు లేవు (యూఎఈ ఈపీ--డీహెచ్ఐ, జీడబ్ల్యూపీ, యూఎన్ ఉమెన్, 2025).

## నీటిపారుదల సామర్థ్యం

వ్యవసాయరంగంలో నీటిపారుదల సామర్థ్యం ప్రపంచ సగటు 50--60%. మన దేశ వ్యవసాయ నీటిపారుదల సామర్థ్యం కేవలం 38% మాత్రమేనని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. పంటలకు నీటి వినియోగ సామర్థ్యాన్ని 60%కి పెంచితే, ఏటా 200 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బీసీఎం) పైగా నీరు అందుబాటులోకి వస్తుంది. ఇది గృహ, పారిశ్రామిక అవసరాల కొరత మొత్తాన్ని తీర్చడానికి సరిపోతుందని నీతి ఆయోగ్ అంచనా. సమానమైన దిగుబడి కోసం అమెరికా, చైనా లేదా ఇజ్రాయెల్‌లోని రైతులతో పోలిస్తే భారతీయ రైతులు (ఒక్కో పంట యూనిట్‌కు) 3--5 రెట్లు ఎక్కువ నీటిని ఉపయోగిస్తున్నారు. ఇది రైతుల వైఫల్యం కాదు. ఇది విధానపరమైన మౌలిక సదుపాయాల వైఫల్యమని నీతి ఆయోగ్ / ఎఫ్ఏఓ తేటతెల్లం చేశాయి. ప్రపంచంలోనే అత్యధికంగా భూగర్భ జలాలను తోడే దేశం భారతదేశం. ఏటా 239--241 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని తోడేస్తున్నాం. ఇది ప్రపంచవ్యాప్తంగా తోడుతున్న నీటిలో నాలుగో వంతు కంటే ఎక్కువ. 1,592 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని అధికంగా వినియోగిస్తున్నామని అంచనా. భారతదేశంలోని నదులు, చెరువులు, రిజర్వాయర్లు, కాలువల్లోని 70% నీరు కలుషితమయ్యాయి. జల నాణ్యత సూచికలో 122 దేశాలలో భారతదేశం 120వ స్థానంలో ఉంది. మనం కేవలం నీటిని కోల్పోవడమే కాదు, మిగిలి ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని నీతి ఆయోగ్/ప్రపంచ బ్యాంకు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## మహిళలకే గ్రామస్థాయి జల నాయకత్వం

నీటి సేకరణకు అనుదినం మహిళలు, బాలికలు వెచ్చించే సమయం నుంచి ఆదా చేసే ప్రతి గంట సమయమూ.. మహిళాభివృద్ధిలో, విద్యలో, వాణిజ్యంలో, సమాజ పరివర్తనలో పెట్టుబడిగా పెట్టడానికి అదనంగా దొరికిన సమయమే. నీటి భద్రత, లింగ సమానత్వం అనేవి వేర్వేరు అంశాలు కావు. నీటి భద్రతతోనే లింగ సమానత్వం సాధ్యం. ఒకే సంక్షోభం, ఒకే అవకాశం. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటికి సంబంధించి గ్రామ స్థాయిలో మహిళలను ప్రాథమిక జల పరిపాలన నాయకులు'గా అధికారికంగా గుర్తించాలి. నీటిని పరిపాలన బాధ్యతలు మహిళలకిస్తే సమాజాలు అభివృద్ధి చెందుతాయని గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి. 5, 6 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, విక్సిత్ భారత్ లక్ష్యం కూడా తద్వారా నెరవేరుతాయి.

## ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తా



హైదరాబాద్ : తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోందని అన్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

## పవన్ ఖేరాకు ముందస్తు అరెస్ట్ బెయిల్



న్యూఢిల్లీ : అస్సాం కేసులో కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టు శుక్రవారం ముందస్తు అరెస్ట్ బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ వైరం కారణంగా ప్రేరేపించబడినట్లు కనిపిస్తోందని, కస్టడీ విచారణ అవసరం లేదని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. రాజకీయ ప్రత్యర్థిపై దెబ్బకొట్టేట్లుగా అరెస్ట్ చేసే అధికారాన్ని అంత త్వరగా వినియోగించవద్దని అస్సాం రాష్ట్రాన్ని హెచ్చరించింది. వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించరాదని 22 పేజీల ఉత్తర్వుల్లో పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అత్యంత విలువైన ప్రాథమిక హక్కును కేవలం రాజకీయ వైరం కారణంతో బంధించకూడదని, ఉన్నతమైన ప్రమాణాల వద్ద సమర్థించాలని పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ భార్య రినికి భుయాన్ శర్మకి మూడు పాస్ పోర్ట్ లు ఉన్నాయని, విదేశాల్లో కంపెనీలు ఉన్నాయని పవన్ ఖేరా ఏప్రిల్ 5న జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై అస్సాం సిఎం భార్య రినికి భుయాన్ శర్మ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.ం

## ఏప్రిల్‌లో జి ఎస్ టి వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు




న్యూఢిల్లీ : దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు (జి ఎస్ టి ) రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఏప్రిల్ నెలకు గానూ 8.7 శాతం వృద్ధితో రూ.2.43 లక్షల కోట్ల మేర వసూళ్లైనట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈ స్థాయిలో పెరిగినట్లు పేర్కొన్నాయి. 2025 ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్లు వసూలవగా, గత నెల కూడా జి ఎస్ టి వసూళ్లు రూ.2 లక్షల కోట్లు దాటిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ.. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెల కావడంతోనూ వసూళ్లు పెరిగినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం ఏప్రిల్ నెలకు నికరంగా జి ఎస్ టి వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 4.3 శాతం వృద్ధితో రూ.1.85 లక్షల కోట్ల మేర జి ఎస్ టి ఆదాయం సమకూరిందని, దిగుమతుల రూపంలో 25.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదైనట్లు వెల్లడించాయి.

## వాణిజ్య సిలిండర్ పై ఏకంగా రూ.993 పెంపు



న్యూఢిల్లీ : వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ((19 కేజీలు) ధర భారీగా పెరిగింది. ఒక్క సిలిండర్ పై సగటున రూ.993 పెంచింది. పెంచిన ధరలు నేటి నుండి అమల్లోకి రానున్నాయని కేంద్రం వెల్లడించింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ (14కేజీలు ) ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదని కేంద్రం ప్రకటించింది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ ల దాడులతో చమురు రవాణాకు అంతరాయం నెలకొన్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరిలో ఇరాన్ పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి వాణిజ్య సిలిండర్ ధరను కేంద్రం మూడుసార్లు పెంచింది. మార్చిలో రూ.144, ఏప్రిల్ ఒకటిన రూ.195, ఇప్పుడు ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఒక్క సిలిండర్ ధర రూ.3వేలు దాటింది. పెరిగిన ధరలు రెస్టారెంట్లు, హోటల్స్ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పులేదు.ం

## మొజ్తాబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు



టెహ్రాన్ : అమెరికా దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ హతమయ్యారా? అసలు ఆయన బతికి ఉంటే.. బయట కనిపించడంలేదెందుకు? అని అమెరికా మీడియా పుకార్లను తెగ ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమెరికా పుకార్లను ఇరాన్ సర్వోన్నత నాయకుడి కార్యాలయంలో అంతర్జాతీయ వ్యవహారాల ఉప మంత్రి, నిపుణుల సభ సభ్యుడు అయిన అయతొల్లా మొహ్సెన్ ఖోమీ తోసిపుచ్చారు. మొజ్తాబా ఖమేనీకి గాయాలైనప్పటికీ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. కాగా, సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ గురించి.. 'అతను ఎందుకు హాజరు కావడం లేదు? అతను ఆడియో లేదా వీడియో సందేశం ఎందుకు పంపడం లేదు? అతన్ని సందర్శించిన వారు ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు?'లాంటి ప్రశ్నలు వేసి తమ నుంచి విషయాల్ని రాబట్టడానికి శత్రువు వేసే ఒక ఎత్తుగడ అని అన్నారు. అమెరికా దాడిలో ఖమేనీకి గాయాయ్యాయి. ఇప్పుడు ఇరాన్ అధికారులు సర్వోన్నత నాయకుడి ప్రాణాలను కాపాడటంపై దృష్టి సారించారు. "ప్రస్తుతం భూమిపై దైవసాక్షిగా ఉన్న గౌరవనీయులైన నాయకుడి ప్రాణాలను కాపాడటమే మాకు అత్యంత ముఖ్యమైన విషయం. ఆయనకు గాయాలైనప్పటికీ, సర్వశక్తిమంతుడైన దేవుడు ఆయనను షియాలకు ఒక నిధిగా కాపాడాడని నేను మీకు హామీ ఇస్తున్నాను ఖోమీ అన్నారు. బాంబు దాడి జరిగిన భవనంలోనే మొజ్తాబా ఖమేనీ ఉన్నారు. అయితే చివరికి ఆయన ప్రాణాలతో బయటపడ్డారని ఖోమి ధృవీకరించారు. పేలుడు జరగడానికి కేవలం కొన్ని నిమిషాల ముందు, దైవ సంకల్పం వల్ల అతను ఆవరణలోకి వెళ్ళాడు. దేవుడు అతన్ని కాపాడాలని కోరుకున్నాడు అని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. ఆయన వ్యవహారాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. ఆయన తన ప్రత్యక్ష పర్యవేక్షణతో చర్చలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను పర్యవేక్షిస్తున్నారు అని ఖోమీ అన్నారు.

# బ్రహ్మాస్త్రం సిద్ధం!

### 'హూట్ రాకెట్ టార్పెడో' సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటన
### త్వరలోనే శత్రువుపై ప్రయోగిస్తామని వెల్లడి
### సముద్ర గర్భంలో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఆయుధం
### 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేసే అవకాశం

అమెరికాతో రెండో విడత చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాకు గుండెపోటు తెప్పించే రహస్య అస్త్రం సిద్ధంగా ఉందని తేల్చిచెప్పింది. దాని గురించి తెలిస్తే శత్రువులు భయకంపితులు కావడం తథ్యమని పేర్కొంది. ఇదొక 'సూపర్ వెపన్'అని ఇరాన్ నేవీ కమాండర్ షహ్రామ్ ఇరానీ తేల్చిచెప్పారు. శత్రువుపై త్వరలోనే ఈ కొత్త అస్త్రం ప్రయోగిస్తామని అన్నారు. రహస్య అస్త్రం ప్రస్తుతం శత్రువు పక్కనే ఉందని వెల్లడించారు. అది చూసి వారి(అమెరికా) గుండె పేలిపోదనే ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ చెబుతున్న రహస్య ఆయుధం 'హూట్ రాకెట్ టార్పెడో'కావొచ్చని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది సముద్ర గర్భంలో తుపాకీ తూటాలాగా శరవేగంగా ప్రయాణిస్తూ శత్రు దేశాల యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తుత్తునియలు చేసే ఆయుధం. అనుకూలతలే కాకుండా కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయని అంటున్నారు.

### అసలేమిటి హూట్ టార్పెడో?

ఈ ఆయుధాన్ని తొలిసారిగా 2006లో ఇరాన్ రహస్యంగా పరీక్షించింది. అత్యంత వేగంగా ప్రయాణించడం ఈ టార్పెడో ప్రత్యేకత. శత్రుదేశాలు ప్రతిస్పందించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. దీని గురించి బయటి ప్రపంచానికి అంతగా తెలియదు. హూట్ అంటే పర్షియన్ భాషలో భారీ తిమింగలం. నీటి అడుగున అత్యంత వేగంగా దూసుకెళ్లే ఆయుధాల్లో హూట్ సైతం ఉన్నట్లు ఇరాన్ చెబుతోంది. కానీ, రష్యా వద్ద ఇంతకంటే మెరుగైన సూపర్--కావిటేటింగ్ టార్పెడో ఉంది. ఇది 1990వ దశకంలోనే రష్యా నావికాదళంలోకి ప్రవేశించింది. సంప్రదాయ టార్పెడోల కంటే



సూపర్ టార్పెడోలు కొంత భిన్నమైనవి. ఇవి అండర్‌వాటర్ గైడెడ్ క్షిపణుల్లాంటివి. సముద్ర గర్భంలో గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. కానీ, హూట్ టార్పెడో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదని ఇరాన్ చెప్పుకుంటోంది. అదే నిజమైతే మాత్రం ఇదొక గొప్ప ముందడుగు అవుతుంది. నీరు అత్యంత శక్తివంతమైన నిరోధకం. గాలి కంటే వెయ్యి రెట్లు ఎక్కువ సాంద్రత కలిగి ఉండటం వల్ల నీటి అడుగున ప్రయోగించిన ఆయుధాలు వాటి వేగాన్ని చాలావరకు కోల్పోతాయి. నీటిలో గంటకు 360 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఆయుధాన్ని అభివృద్ధి చేయడం సామాన్యమైన విషయం కాదు. నీటి అడుగున హూట్ చుట్టూ గ్యాస్ బుడగ ఏర్పడుతుంది. అది నీటి నిరోధకతను గణనీయంగా తగ్గిస్తుంది. దాంతో హూట్ వేగంగా ముందుకు సాగుతుంది.

హూట్ రాకెట్ టార్పెడో 200 కిలోలకుపైగా వార్‌హెడ్లను(శక్తివంతమైన పేలుడు పదార్థాలు) మోసుకెళ్లగలదు. హూట్ వేగమే దాని ప్రతికూలతగా చెప్పొచ్చు. అధిక వేగం కారణంగా ఇంధనం అత్యంత వేగంగా దహనమవుతుంది. దీనివల్ల టార్పెడో కేవలం 15 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. అంటే ప్రయోగించిన చోటునుంచి 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను మాత్రమే ధ్వంసం చేయగలదు.

సంప్రదాయ టార్పెడోలు సాధారణంగా 30 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటాయి. హూట్ అస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించారే తప్ప ఏనాడూ యుద్ధక్షేత్రంలో ప్రయోగించలేదు. ఒకవేళ అమెరికా యుద్ధనౌకలు, విమాన వాహన నౌకలు, సబ్‌మెరైన్లను లక్ష్యంగా చేసుకొని ప్రయోగిస్తే ఎంతవరకు ఆశించిన ఫలితాలు వస్తాయో ఇరాన్ సైనికాధికారులు చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సూపర్ టార్పెడోల వేగం, శబ్దం చాలా ఎక్కువ. కచి?చతంగా లక్ష్యాన్ని ఛేదించడం కష్టమని అంటున్నారు. అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'ప్రస్తుతం ఇరాన్ సమీపంలోనే మోహరించి ఉంది. దీనికి అనేక అంచెల్లో బలమైన రక్షణ వ్యవస్థ ఉంది. హూట్ టార్పెడోతో ఢీకొట్టడం అంత సులువు కాదని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


హూట్ టార్పెడోను సబ్‌మెరైన్లు, నౌకలు, స్పీడ్‌బోట్ల నుంచి ప్రయోగించవచ్చు.

హూట్ రేంజ్ 15 కిలోమీటర్లే కాబట్టి దగ్గరగా వచి?చనప్పుడు శత్రుసైన్యం ముందుగానే కనిపెట్టి ప్రతిదాడి చేసేందుకు ఆస్కారం ఉంది. ఇరాన్ తన హూట్ సూపర్ టార్పెడోను ప్రయోగించగల ఏకైక ప్రదేశం హోర్ముజ్ జలసంధి వంటి పరిమిత జలాల్లో మాత్రమే. ఇరాన్ చేతిలో ఆకస్మిక దాడికి గురవుతామన్న అంచనాతో అమెరికా విమాన వాహక నౌకలు హోర్ముజ్‌కు దూరంగా ఉంటూ, సురక్షితమైన దూరాల నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఒకవేళ హూట్ టార్పెడో అద్భుతంగా పనిచేసి అమెరికా విమాన వాహక నౌకను తాకితే, అది గణనీయమైన నష్టాన్ని కలిగించగలదు. కానీ, అందుకు అవకాశాలు తక్కువేనని నిపుణులు పేర్కొంటున్నారు.

# సరస్సు అడుగున నగరం!

### కిర్గిస్తాన్‌లో బయటపడ్డ చారిత్రక టోర్ ఐగిర్ ఆనవాళ్లు
### రష్యా పురావస్తు పరిశోధకుల అన్వేషణలో గుర్తింపు
### రాతి దూలాలతో నిర్మించిన కట్టడాలు, సిరామిక్ కళాఖండాలు వెలుగులోకి..

అది కిర్గిస్థాన్‌లోని ఇస్సిక్ కుల్ ఉప్పునీటి సరస్సు. ప్రపంచంలో ఎన్నో చెరువులుండగా దీని గురించే ఎందుకు చెప్పుకోవాలంటే ఆ



చెరువు కింద ఓ పురాతన నగరం దాగి ఉంది కాబట్టి! 15వ శతాబ్దంలో సంభవించిన భారీ భూకంపం టోరు ఐగిర్ అనే నగరాన్ని నాశనం చేయగా అనంతర కాలంలో సంభవించిన మార్పులతో అక్కడ ఏర్పడిన ఉప్పునీటి సరస్సు ఆ నగరాన్ని మింగేసింది. అయితే పశ్చిమాసియా దేశాల్లో మధ్యయుగ నివాస ప్రదేశాల గురించి అధ్యయనం చేస్తున్న రష్యా పరిశోధకుల బృందం.. అంతర్ధానమైన సిల్క్‌రూట్ ఆనవాళ్లను వెలికితీయడంతోపాటు 13, 14వ శతాబ్దాల నాటి నెక్రోపోలిస్ సైట్‌ల శోధన మొదలుపెట్టింది. ఈ క్రమంలో రష్యాకు చెందిన అండర్‌వాటర్ ఆర్కియాలజిస్ట్ మ్యాక్సిమ్ మెన్షికోవ్ ఆధ్వర్యంలోని పరిశోధన బృందం ఇస్సిక్ కుల్ సరస్సు కింద దాగి ఉన్న టోరు ఐగిర్ నగరాన్ని గతేడాది గుర్తించింది.

### క్రీస్తుపూర్వ నగరమిది..

క్రీస్తుపూర్వం ఒకటవ శతాబ్దంలో వర్తక, వాణిజ్యం కోసం సిల్?కరూట్‌లో ఏర్పడిన నగరాల్లో టోరు ఐగిర్ నగరం కూడా ఒకటి. చైనా నుంచి పశి?చమ దేశాలకు ప్రయాణించే వర్తకులకు ఇది మజిలీ నగరంగా ఉండేది. ఈ నగరం ఆనవాళ్లను గుర్తించేందుకు సరస్సు అడుగుకు వెళ్లిన పరిశోధకులకు ఇటుకలతో నిర్మించిన కట్టడాలు, టర్కీ రాజవంశీయుల, ఇస్లామిక్ పాలన ఆనవాళ్లు, ఇస్లాం సంప్రదాయ సమాధులు కనిపించాయి. ధాన్యాన్ని పిండి చేయడానికి ఉపయోగించిన మన తిరగలి వంటి సాధనాలు, చెక్క, రాతి దూలాలతో నిర్మించిన భవనాలు, సిరామిక్ కళాఖండాలు కూడా కంటబడ్డాయి. అక్కడ ఓ మసీదు, స్నానశాల, ఇస్లామిక్ విశ్వవిద్యాలయంతోపాటు చక్కటి ఎక్స్‌టీరియర్‌తో ఒక కమ్యూనిటీ బిల్డింగ్ కూడా ఉంది. అండర్ వాటర్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్ షూటింగ్ ప్రక్రియల ద్వారా నీటి అడుగున ఉన్న నగరం గురించి అండర్‌వాటర్ ఆర్కియాలజిస్టులు ప్రపంచానికి తెలియచేశారు. ఈ ఫొటోలను పరిశీలిస్తే నాటి భవన నిర్మాణంలో కాలి?చన ఇటుకలను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇటుకలతో పోలిస్తే నాటి ఇటుకలు పరిమాణంలో చాలా పెద్దవి. ఒక్కమాటలో చెప్పాలంటే టోరు ఐగిర్ నగరం క్రీస్తు పూర్వం 1,300 నుంచి 3,300 ఏళ్ల మధ్య విరాజిల్లిన సింధు నాగరకతను గుర్తుచేసింది.

# బీటలువారిన ఒపెక్!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒకటి తలిస్తే జరిగేది ఎప్పుడూ మరోటి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తే అది నాలుగురోజుల్లో పాదాక్రాంతమవుతుందని అంచనావేసుకుని ప్రారంభించిన యుద్ధం కాస్తా వికటించి ఆయన ఆ ఊబిలో కూరుకుపోయారు. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియని తరుణంలో పశ్చిమాసియాలో ఆయన ఉద్దేశించని పరిణామం సంభవించింది. మే 1 నుంచి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్)నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్టు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించింది. దాన్నుంచి మాత్రమే కాదు... 2016లో ఏర్పడిన 'ఒపెక్ ప్లస్'నుంచి కూడా వైదొలగనున్నట్టు తెలిపింది. ఒపెక్‌లో సభ్యత్వం తీసుకోని రష్యావంటి ఇతర చమురు ఉత్పత్తి దేశాలతో ఈ గ్రూప్ ఏర్పడింది. ఒపెక్ ప్రపంచ చమురు ఉత్పత్తుల పరిమాణాన్నీ, ఎగుమతుల్నీ, వాటి ధరల్నీ నిర్దేశిస్తున్న కీలక సంస్థ. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు దానిపైనే ఆధారపడతాయి. ప్రపంచ పెట్రో ఉత్పత్తుల్లో ఒపెక్ వాటా మూడోవంతుకన్నా ఎక్కువ. ఒపెక్ నుంచి తప్పుకోవాలన్న యూఏఈ ఆలోచన చాలా పాతది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటూ వచ్చింది. కానీ ఇరాన్ యుద్ధంతో అది తుది నిర్ణయానికొచ్చింది. ఒపెక్ సంస్థ ఆవిర్భావానికీ, విస్తరణకూ పాశ్చాత్య బహుళజాతి సంస్థల నిర్వాకం కారణం. చమురు దేశాలు ఎంత ఉత్పత్తి చేయాలో, ఏ ధర నిర్ణయించాలో అవి నిర్దేశించేవి. వాటి చెప్పుచేతల్లో ఉండటం ఇక సాధ్యంకాదన్న నిర్ణయానికొచ్చిన చమురు దేశాలు 1960 సెప్టెంబర్‌లో బాగ్దాద్‌లో సమావేశమై ఒపెక్ ఏర్పాటుకు తీర్మానించాయి. ఇరాన్, కువైట్, ఇరాక్, సౌదీ అరేబియా, వెనెజులా




దేశాలు ఇందులో భాగస్వాములు. 1967లో యూఏఈ చేరింది. 1973లో అరబ్--ఇజ్రాయెల్ యుద్ధంలో ఇజ్రాయెల్‌ను వెనకేసుకొస్తున్న అమెరికా, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ తదితర దేశాల వైఖరిపై ఆగ్రహించిన ఒపెక్... చమురు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ, ఆ దేశాలకు ఎగుమతుల్ని నిషేధించింది. దాంతో పెను సంక్షోభం ఏర్పడింది. అనంతరకాలంలో ఈ దేశాలన్నీ అమెరికాకు సాగిలబడ్డాయి. అది వేరే కథ! ఒపెక్‌లో రాజుకుంటున్న అసంతృప్తికి సౌదీ పెద్దన్న పాత్ర పోషిస్తుండటం ఒక కారణం. ఏ దేశం ఎంత ఉత్పత్తి చేయాలో అదే నిర్ణయించటంవల్ల తమకు అన్యాయం జరుగుతున్నదని సభ్యదేశాల్లో ఎప్పటినుంచో అసంతృప్తి ఉంది. అందుకే 2019లో ఖతార్, ఆ మరుసటి ఏడాది ఈక్వెడార్, 2024లో అంగోలా సంస్థనుంచి వైదొలగాయి. ఆ వరసలో యూఏఈ నాలుగో దేశం. అంతర్జాతీయ చమురు ధరల్ని బట్టి ఉత్పత్తిని నియంత్రించుకుంటూ, అది కోరుకున్న ధరలో ఉండేలా చూసుకోవటం ఒపెక్ అలవాటు. తన తొలి ఏలుబడిలో ఒపెక్ దేశాలపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడిన సందర్భాలున్నాయి. చమురు ధరలు పెంచుతూ ప్రపంచ ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్థం చేస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే 2020లో కోవిడ్ సమయంలో పాతాళానికి పడిపోయిన చమురు ధరలతో దివాలా స్థితికి చేరిన అమెరికన్ సంస్థల్ని కాపాడుకునేందుకు ఉత్పత్తిని తగ్గించమని ఒపెక్‌ను వేడుకున్నది కూడా ఆయనే. సౌదీ తీరుపై యూఏఈ ఆగ్రహంతో ఉండటానికి కారణం ఉంది. అది ప్రస్తుతం రోజుకు 35 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేస్తోంది. తనకున్న సామర్థ్యంతో అంతకన్నా ఎక్కువ చేయగలిగినా, సౌదీ అరేబియా నిర్దేశిస్తున్న కోటా ఆటంకంగా ఉంది. వచ్చే ఏడాదికల్లా దాన్ని 50 లక్షల బ్యారెళ్లకు పెంచాలంటే తప్పుకోవటమే ఉత్తమమని అది భావిస్తోంది. ఈలోగా ఇరాన్ యుద్ధం దాని సమస్యల్ని పెంచింది. గల్ఫ్ దేశాల్లో ఇరాన్ దాడుల్లో ఆ దేశమే అధికంగా నష్టపోయింది. కనుకనే ఈ బాదరబందీని వదుల్చుకోవాలని నిర్ణయించుకుంది. పర్యవసానంగా వెనువెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర మూడు శాతం పెరిగిన మాట వాస్తవమే అయినా, దీర్ఘకాలంలోగానీ దాని అసలు ప్రభావం కనబడదు. యూఏఈ మిత్రదేశంగా భారత్‌కు ఈ పరిణామం లాభదాయకమే. కానీ ఒపెక్ ఎలాంటి ఆంక్షలు పెడుతుందో చూడాలి. మొత్తానికి ఇన్నాళ్లూ కలిసికట్టుగా ఉన్నట్టు కనబడిన గల్ఫ్, ఒపెక్ బీటలువారుతున్నాయి. ఈ పరిణామం పశ్చిమాసియాలో అమెరికా పలుకుబడిని తగ్గిస్తుంది. ఇరాన్ పాదాక్రాంతం మాటేమో గానీ... అమెరికాకు మున్ముందు ఇది సమస్యాత్మకం.

# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!




తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు - మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్స్ట్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్

2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా విజువల్ పరంగా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్స్‌డ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరొక వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్‌బేస్‌లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.

# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!





దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ - చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు - వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను



చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుంటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.

# పెయింటింగ్ చీరలో కాయాదు స్టన్నింగ్ లుక్స్



అస్సాం నుంచి వచ్చి సౌత్ ఇండియాను తన నటనతో పలుకరిస్తున్న యంగ్ బ్యూటీ కాయాదు లోహర్, తాజాగా షేర్ చేసిన ఫోటోలతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది. షీర్ ఆర్గాంజా చీరలో, చేతితో గీసిన బొటానికల్ ప్రింట్స్ మెరుస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్ లా కనిపిస్తున్న కాయాదును చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఒకవైపు గ్లామర్ ఒలికిస్తూనే, మరోవైపు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న కాయదు లేటెస్ట్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..


అస్సాం నుంచి వెండితెరకు.. కాయాదు జర్నీ:

తేజ్‌పూర్ కు చెందిన కాయాదు లోహర్, తన అందం మరియు అభినయంతో చాలా తక్కువ సమయంలోనే మల్టీ లాంగ్వేజ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. 2021లో 'ముగిల్ పేట' అనే కన్నడ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈమె, ఆ తర్వాత మలయాళ, మరాఠీ చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా 2025లో విడుదలైన 'డ్రాగన్' అనే తమిళ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమా తెచ్చిన గుర్తింపుతో ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా అంతా కాయదు వైపు చూస్తోంది.



హ్యాండ్ పెయింటెడ్ చీరలో అదిరిపోయే అందం: తాజాగా సోషల్ మీడియాలో కాయాదు పోస్ట్ చేసిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.రంగు రంగులతో కూడిన హ్యాండ్ పెయింటెడ్ బొటానికల్ ప్రింట్స్ ఉన్న షీర్ ఆర్గాంజా చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపిస్తోంది. దీనికి కాంబినేషన్‌గా సేజ్ గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, మోడ్రన్ అండ్ ట్రెడిషనల్ లుక్‌ను పర్ఫెక్ట్‌గా మేనేజ్ చేసింది. మినిమల్ మేకప్ మరియు సింపుల్ హెయిర్ స్టైల్‌తో కాయాదు నిజంగా ఒక అందమైన కావ్యంలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు సినిమాల్లో బిజీ - వరుస ప్రాజెక్టులు: తెలుగు ప్రేక్షకులకు 'అల్లూరి' సినిమాతో పరిచయమైన కాయాదు, ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' అనే కామెడీ మూవీ తో మన ముందుకు వచ్చింది.ఇక నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది పారడైజ్' లో కూడా ఒక కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, మలయాళంలో టొవినో థామస్ సరసన 'పల్లిచట్టంబి' వంటి క్రేజీ మూవీ లో నటిస్తుంది. నటనకు ఆస్కారమున్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ సీక్రెట్ అనిపిస్తోంది.ఒకప్పుడు మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న కాయదు, ఇప్పుడు సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ నటిగా మారుతోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ప్రతి సినిమాలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటోంది. తాజాగా విడుదలైన ఫోటోలు చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉందని అర్థమవుతోంది. మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో కాయదు బాక్సాఫీస్ వద్ద కూడా తన సత్తా చాటాలని ఆశిద్దాం.





# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు - చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం.

చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ - మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే.. చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.